గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సి ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.


# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక





హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 126, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, మంగళవారం - 11- జూన్ - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## ఏడు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలకు నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ




ఏడు రాష్ట్రాల్లో 13 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నిక
నోటిఫికేషన్ విడుదల: 14.06.2024
నామినేషన్లకు ఆఖరి గడువు: 21.06.2024
పోలింగ్ తేదీ: 10.07.2024
ఓట్ల లెక్కింపు: 13.07.2024

ఢిల్లీ : ఏడు రాష్ట్రాల్లో 13 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదల చేసింది. బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్ మిగతా..2లో

2లో

## నీటి సంక్షోభంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు..
# ఢిల్లీ ప్రభుత్వ పిటిషన్ లోపాలపై ఆగ్రహం



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో నీటి సంక్షోభం తీవ్రమవుతున్న వేళ సుప్రీం కోర్టు ఇటీవలే అక్కడి ప్రభుత్వాన్ని సంక్షోభ నివారణకు తీసుకున్న చర్యలపై పిటిషన్ దాఖలు చేయాలని కోరింది. కోర్టు ఆదేశాలకనుగుణంగా ఆప్ సర్కార్ సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది. అయితే ఈ పిటిషన్‌పై సోమవారం విచారించిన ధర్మాసనం దాంట్లోని లోపాలపై మండిపడింది. రాజధానిలో నీటి సంక్షోభాన్ని తగ్గించడానికి హిమాచల్ ప్రదేశ్ నుంచి మిగులు జలాలను ఢిల్లీకి తరలించేలా హరియాణాను ఆదేశించాలని కోరుతూ ఢిల్లీ సర్కార్ పిటిషన్ దాఖలు చేసింది. అయితే అందులోని లోపాలను సరిదిద్దనందుకు ఢిల్లీ సర్కార్ తీరును సుప్రీం తప్పుబట్టింది. ఢిల్లీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌లో లోపం కారణంగా రిజిస్ట్రీలో అఫిడవిట్‌లను ఆమోదించడం లేదని జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిగతా..2లో

# బోలెడన్ని విశేషాలకు కేరాఫ్ ప్రమాణస్వీకారోత్సవం

ఆసక్తికర ఐదు అంశాల్ని చూస్తే.. టాప్ 10 మెజార్టీ నేతల్లో నలుగురికి మంత్రిపదవులు సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించిన టాప్ 10 మంది ఎంపీల్లో నలుగురికి తాజాగా కేంద్ర మంత్రి పదవులు దక్కాయి. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. ఈసారి ఎన్నికల్లో 400 ప్లస్ సీట్ల టార్గెట్ పెట్టుకోవటం..



వివరాలు 2లో..

**అంచనాలకు తగ్గట్లే మోడీ 3.0 కొలువు తీరింది**

ఢిల్లీ : అంచనాలకు తగ్గట్లే మోడీ 3.0 కొలువు తీరింది. ప్రమాణస్వీకార మహోత్సవం పూర్తైంది. ప్రధానిగా నరేంద్ర మిగతా..2లో

## బాలకృష్ణకు నారా లోకేశ్, పురంధేశ్వరి, అచ్చెన్నాయుడు, రవితేజ బర్త్‌డే విషెస్



2

సోమవారం 10న బాలకృష్ణ పుట్టినరోజు
నా ముద్దుల బాలా మావయ్యకు జన్మదిన శుభాకాంక్షలు అంటూ లోకేశ్ ట్వీట్
బాలకృష్ణకు హృదయపూర్వక పుట్టిన రోజు శుభాకాంక్షలు అంటూ అచ్చెన్నాయుడు ట్వీట్
హ్యాపీ బర్త్‌డే బ్రదర్ అంటూ పురంధేశ్వరి గ్రీటింగ్స్
హ్యాపీ బర్త్‌డే బాలయ్య బాబు అంటూ రవితేజ విషెస్

అమరావతి: టీడీపీ హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ జన్మదినం నేడు. ఈ సందర్భంగా మిగతా..2లో

## భారత్ చేతిలో ఓటమితో పాక్ ఆటగాడి కన్నీళ్లు



2

## జమ్మూ ఉగ్రదాడి వెనక పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కరే తాయిబా




2

# పవన్, లోకేశ్ శాఖలు ఖరారు

- పవన్, లోకేశ్ శాఖలు ఖరారు
- కొత్త ప్రభుత్వంలో ఇద్దరి పాత్ర పైన స్పష్టత వచ్చింది
- 12న ముఖ్యమంత్రిగా చంద్రబాబు, పవన్ డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం
- నారా లోకేశ్ కు ఐటీ, పరిశ్రమలు, పట్టణాభివృద్ధి శాఖలు



వివరాలు 2లో..

అమరావతి : భారీ అంచనాల మధ్య ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువు తీరుతోంది. చంద్రబాబు మంత్రివర్గంలో జనసేన, బీజేపీ భాగస్వాములు కానున్నాయి. కొద్ది రోజులుగా మిగతా..2లో

# చంద్రబాబు, పవన్ కు మోదీ బిగ్ టాస్క్ - టార్గెట్ రేవంత్..!!

- ఏపీలో ఈ నెల 12న చంద్రబాబు ప్రమాణ స్వీకారం
- ఏపీలో ఏకపక్షంగా కూటమి విజయం సాధించింది
- తెలంగాణలో రాజకీయంగా బలపడాలనేది బీజేపీ లక్ష్యం
- బీజేపీకి ఉన్న మద్దతుకు టీడీపీ, జనసేన బలం తోడు అయితే గ్రేటర్ పీఠం దక్కటం ఖాయమని లెక్కలు




వివరాలు 2లో..

అమరావతి: ఎన్డీఏ కూటమి ఎన్నికలు పూర్తవుతూనే కొత్త టార్గెట్స్ తో ముందు కెళ్తోంది. కేంద్రంలో మోదీ ప్రభుత్వం కొలువు తీరింది. ఏపీలో ఈ నెల 12న చంద్రబాబ్ మిగతా..2లో

# డీఎస్సీ ద్వారా త్వరలో టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం

వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం

వందేమాతరం ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహిస్తోందని ప్రశంస

ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం రూ.80వేలు ఖర్చు చేస్తోందన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్ : డీఎస్సీ ద్వారా త్వరలో టీచర్ పోస్టులను భర్తీ చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పదో తరగతి ప్రభుత్వ పాఠశాలల టాపర్ విద్యార్థుల సన్మాన కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, కేంద్రమంత్రులు కూడా పాఠశాలల్లోనే చదివారన్నారు. గత కొంతకాలంగా ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమవుతున్నాయన్నారు. ఒక్కో విద్యార్థి మీద ప్రభుత్వం రూ.80వేలు ఖర్చు చేస్తోందన్నారు. వందేమాతరం ఫౌండేషన్‌ను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఇప్పుడు సర్వీసుల్లో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్‌లలో 90 శాతం మంది ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివినట్లు సీఎం చెప్పారు. చాలా

## తెలంగాణకు నూతన డీజీపీ - రేవంత్ మార్క్ ఎంపిక..!!



వివరాలు 2లో..

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ ఇక పాలనాపరంగా తన మార్కు చూపించేందుకు సిద్ధమవుతున్నారు. భారీగా ఐఏఎస్, ఐపీఎస్ ల స్థానచలనం తప్పేలా లేదు. తెలంగాణ ప్రభుత్వంలో కీలక స్థానంలో ఉన్న పలువురు ముఖ్య అధికారులను మార్చాలని రేవంత్ భావిస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగా కొత్త బిజెపి నియామకం ఖాయమని తెలుస్తుంది. కొత్త డీజీపీగా రేవంత్ ఇప్పటికే పేరు ఖరారు చేసినట్లు సమాచారం. మరి కొందరు అధికారుల మార్పు ఖాయమైంది.

బదిలీలపై కసరత్తు : రాష్ట్రంలో భారీగా ఐఏఎస్, ఐపీఎస్ బదిలీలు జరగనున్నాయి. సామాజిక న్యాయంతో పాటుగా సిన్సియారిటీకి ప్రాధాన్యత ఇస్తూ సీనియర్ ఐపీఎస్ ల బదిలీల జాబితా సిద్ధమవుతోంది. రాష్ట్రానికి మరో రెండు డీజీ ర్యాంకులు ఇవ్వనున్నట్లు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో రవి గుప్తా, అంజనీ కుమార్, మిగతా..2లో

## జనసేనకు నాలుగు మంత్రి పదవులు!




2

చంద్రబాబు నుంచి సంకేతాలు..
కేంద్రంలో రాష్ట్రానికిచ్చే పదవులు, రాష్ట్రంలో బీజేపీకి కేటాయించే పదవుల ఆధారంగా జనసేనకు ఐదో పదవి
నాదెండ్ల మంత్రివర్గంలో ఉంటారని పార్టీలో చర్చ

అమరావతి: రాష్ట్రంలో జనసేన పార్టీకి నాలుగుకు తక్కువకాకుండా మంత్రి పదవుల కేటాయింపు ఉంటుందని ఆ పార్టీకి చంద్రబాబు నుంచి స్పష్టమైన సంకేతాలు వచ్చాయి. కేంద్ర కేబినెట్‌లో రాష్ట్రానికి దక్కే పదవులతో పాటు రాష్ట్ర మంత్రివర్గంలో బీజేపీకి కేటాయించే మిగతా..2లో

## ప్రజలు ఓడించినా జగన్ రక్తచరిత్ర ఆపడంలేదు: లోకేశ్



2లో

కర్నూలు టీడీపీ నేత గౌరీనాథ్ హత్యపై ఎమ్మెల్యే వ్యాఖ్యలు
హంతకులను వదిలేది లేదని సీరియస్ వార్నింగ్
వైసీపీ దాడులకు చెక్ పెడతామని ప్రజలకు హామీ

అమరావతి: 'ఫ్యాక్షన్ పాలన వద్దని ఆంధ్రప్రదేశ్ ప్రజలు జగన్ ను ఛీకొట్టారు.. ఎన్నికల్లో ఘోరంగా ఓడించారు. అయినా జగన్ తన రక్తచరిత్రను ఆపడంలేదు' అంటూ మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. టీడీపీ కర్నూలు నేత గౌరీనాథ్ హత్యను ఉద్దేశించి లోకేశ్ మిగతా..2లో

మోదీ కేబినెట్‌లో రాష్ట్రం నుంచి కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు చాన్స్

వరుసగా రెండోసారి కేబినెట్ మంత్రిగా కిషన్‌రెడ్డి

నాలుగుసార్లు రాష్ట్ర అధ్యక్షుడిగా, కేంద్ర మంత్రిగా కలసివచ్చిన అనుభవం

దూకుడుతో పార్టీని బలోపేతం చేసిన బండి సంజయ్‌కు సహాయ మంత్రి పదవి

# విధేయతకు పెద్దపీట!



హైదరాబాద్/సాక్షి, న్యూఢిల్లీ: పార్టీ పట్ల విశ్వాసం, విధేయతే గీటురాయిగా తెలంగాణ నుంచి ఇద్దరు బీజేపీ ఎంపీలకు కేంద్ర మంత్రులుగా చాన్స్ దక్కింది. జి.కిషన్‌రెడ్డి కేబినెట్ మంత్రిగా, బండి సంజయ్ సహాయ మంత్రిగా నియమితుల య్యారు. ఇందులో కిషన్‌రెడ్డి రాష్ట్ర రాజధానిలోని సికింద్రాబాద్ నుంచి గెలవగా.. సంజయ్ ఉత్తర తెలంగాణలోని కరీంనగర్ నుంచి విజయం సాధించారు. మిగతా..2లో

## ఏడు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలకు నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ

మొదటి పేజి తరువాయి

బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్‌లోని అభ్యర్థుల రాజీనామా, మరణాలతో ఖాళీ అయిన 13 అసెంబ్లీ స్థానాలకు వచ్చే నెల 10న ఎన్నికలు నిర్వహించనున్నారు. బీహార్‌లోని రుపౌలి, పశ్చిమ బెంగాల్‌లోని రాయ్గంజ్, రణఘాట్ దక్షిణ్ (ఎస్‌సీ), బాగ్దా (ఎస్‌సీ), మాణిక్తలా.. తమిళనాడులోని విక్రవాండి, మధ్యప్రదేశ్‌లోని అమర్వారా (ఎస్‌టీ), ఉత్తరాఖండ్‌లోని బద్రినాథ్, మంగౌర్.. పంజాబ్‌లోని జలంధర్ పశ్చిమ (ఎస్‌సీ), హిమాచల్ ప్రదేశ్‌లోని హమీర్పూర్, నలాగర్ నియోజకవర్గాలకు ఉప ఎన్నిక జరగనుంది.

### ఉప ఎన్నిక నోటిఫికేషన్ షెడ్యూల్ ఇలా..

నోటిఫికేషన్ విడుదల: 14.06.2024 ,నామినేషన్లకు ఆఖరి గడువు: 21.06.2024,నామినేషన్ల పరిశీలన: 24.06.2024,నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు: 26.06.2024,పోలింగ్ తేదీ: 10.07.2024,ఓట్ల లెక్కింపు: 13.07.2024

## నీటి సంక్షోభంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు.. ఢిల్లీ ప్రభుత్వ పిటిషన్ లోపాలపై ఆగ్రహం

మొదటి పేజి తరువాయి

కోర్టు ఆదేశాలకనుగుణంగా ఆప్ సర్కార్ సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది. అయితే ఈ పిటిషన్‌పై సోమవారం విచారించిన ధర్మాసనం దాంట్లోని లోపాలపై మండిపడింది. రాజధానిలో నీటి సంక్షోభాన్ని తగ్గించడానికి హిమాచల్ ప్రదేశ్ నుంచి మిగులు జలాలను ఢిల్లీకి తరలించేలా హరియాణాను ఆదేశించాలని కోరుతూ ఢిల్లీ సర్కార్ పిటిషన్ దాఖలు చేసింది. అయితే అందులోని లోపాలను సరిదిద్దనందుకు ఢిల్లీ సర్కార్ తీరును సుప్రీం తప్పుబట్టింది. ఢిల్లీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌లో లోపం కారణంగా రిజిస్ట్రీలో అఫిడవిట్‌లను ఆమోదించడం లేదని జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ప్రసన్న బి వరాలేతో కూడిన బెంచ్ పేర్కొంది."మీరు లోపాన్ని ఎందుకు సరిచేయలేదు? మేము పిటిషన్‌ను కొట్టివేస్తాం. పరిస్థితి తీవ్రత దృష్ట్యా గతంలోనే సరైన వివరాలతో పిటిషన్ దాఖలు చేయాలని కోరాం. కోర్టు విచారణలను తేలికగా తీసుకోకండి" అని కోర్టు పేర్కొంది. అనంతరం కేసు విచారణను జూన్ 12కు వాయిదా వేసింది.

### భారీ ఉష్ణోగ్రతలతో నీటి కొరత..

ఢిల్లీలో గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో రాజధాని ప్రజలు అటు ఎండలతో పాటు, నీళ్ల లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ఢిల్లీ ప్రభుత్వం హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాన్ని నీరు కావాలని కోరగా సానుకూలింగా స్పందించింది. దీంతో.. సుప్రీంకోర్టు కూడా, ఢిల్లీకి 137 క్యూసెక్కుల అదనపు నీటిని విడుదల చేయాలని ఆదేశించింది. హిమాచల్ నుంచి ఢిల్లీకి నీటిని సులభతరం చేయాలని హర్యానాను కోరింది. హిమాచల్ నుంచి అందుతున్న నీటిని ఢిల్లీలోని వజీరాబాద్‌కు ఎలాంటి ఆటంకం లేకుండా చేరేలా హర్యానా ప్రభుత్వం అనుశాంత్ కుమార్ మిశ్రా, కెవి విశ్వనాథన్‌లతో కూడిన వెకేషన్ బెంచ్ హిమాచమతించాలని, తద్వారా ఢిల్లీ ప్రజలకు తాగునీరు అందుతుందని కోర్టు పేర్కొంది. జస్టిస్ ప్రల్ అదనపు నీటిని సరఫరా చేయడానికి అంగీకరించిందని తెలిపింది. నీటి విషయంలో రాజకీయాలు ఉండకూడదని, నీటిని విడుదల చేయాలని ధర్మాసనం ఆదేశం ఇచ్చింది. మండుతున్న ఎండలలో ఢిల్లీకి నీటి అవసరం పెరిగిందని, దేశ రాజధాని అవసరాలను తీర్చడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిటిషన్‌లో పేర్కొంది.

## భారత్ చేతిలో ఓటమితో పాక్ ఆటగాడి కన్నీళ్లు

ఢిల్లీ : టీ20 ప్రపంచకప్‌లో భారత్ చేతిలో ఓటమి పాలైన తర్వాత పాక్ ఆటగాడు నసీమ్ షా కన్నీళ్లు పెట్టుకున్నాడు. చిరకాల ప్రత్యర్థులైన భారత్-పాక్ జట్లు గతరాత్రి న్యూయార్క్‌లోని నసావు కౌంటీ క్రికెట్ స్టేడియంలో తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు మరో ఓవర్ మిగిలి ఉండగానే 119 పరుగులకు ఆలౌట్ అయింది. భారత్ పరాజయం ఖాయమనుకున్న వేళ టీమిండియా స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా విజృంభించి మూడు వికెట్లు తీసి పాక్‌ను దారుణంగా దెబ్బతీశాడు. చివరి ఓవర్ వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత్ 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. అంతకుముందు పాక్ బౌలర్ నసీమ్ షా మూడు వికెట్లు పడగొట్టి భారత జట్టు భారీ స్కోరు చేయకుండా అడ్డుకున్నాడు. విజయం అందినట్టే అంది చేజారడంతో స్టేడియంలోనే కన్నీళ్లు పెట్టుకున్నాడు. క్రీజులో ఉన్నప్పటికీ జట్టుకు విజయాన్ని అందించలేకపోయినందుకు తట్టుకోలేకపోయాడు. షహీన్ అఫ్రిదితో కలిసి పెవిలియన్‌కు తిరిగి వెళ్తూ కన్నీరు పెట్టుకున్నాడు. షహీన్ అతడిని ఓదార్చాడు. నాలుగు బంతులు ఆడిన నసీమ్ 2 ఫోర్లతో 10 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు.

### జమ్మూ ఉగ్రదాడి వెనక పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కరే తాయిబా

ఢిల్లీ : జమ్మూలోని రియాసిలో ఆదివారం జరిగిన ఉగ్రదాడి వెనక పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కరే తాయిబా (ఎల్ఈటీ) వుందని తేలింది. వైష్ణోదేవి ఆలయ సందర్శనకు వెళ్తున్న యాత్రికుల బస్సుపై ఉగ్రవాదులు అకస్మాత్తుగా కాల్పులకు తెగబడ్డారు. ఈ క్రమంలో బస్సు లోయలో పడడంతో 9 మంది మరణించగా, మరో 33 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనకు పాల్పడింది తామేనని లష్కరే తాయిబాకు చెందిన టీఆర్ఎఫ్ ప్రకటించింది. ప్రధానిగా నరేంద్రమోదీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో ఈ ఘటన జరగడం గమనార్హం. దాదాపు డజను మంది ఉగ్రవాదులు రెండుమూడు గ్రూపులుగా విడిపోయి రాజౌరి-పూంచ్ అటవీ ప్రాంతంలోకి చొరబడ్డారు. వీరిలో పాకిస్థాన్ జాతీయులు కూడా ఉన్నారు. వారే ఈ ఘాతుకానికి పాల్పడినట్టు తెలుస్తోంది. పూంచ్-రాజౌరి సెక్టార్‌లో గత ఐదేళ్లుగా భద్రతా దళాలు-సైన్యం మధ్య తరచూ కాల్పులు జరుగుతున్నాయి.

## బాలకృష్ణకు నారా లోకేశ్, పురంధేశ్వరి, అచ్చెన్నాయుడు, రవితేజ బర్త్‌డే విషెస్

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా బాలయ్యకు సినీ, రాజకీయ ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు. టీడీపీ ప్రధాన కార్యదర్శి, ఆయన అల్లుడు నారా లోకేశ్ కూడా బాలయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. నా ముద్దుల బాలా మావయ్యకు జన్మదిన శుభాకాంక్షలు అంటూ లోకేశ్ ట్వీట్ చేశారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు కూడా బాలకృష్ణకు ఎక్స్ వేదికగా విషెస్ తెలిపారు. తండ్రి స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు గారి అడుగుజాడల్లో నడుస్తూ అటు హిందూపూర్ ఎమ్మెల్యేగా, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్‌గా, సినిమా హీరోగా ఏది చేసినా సమాజసేవే పరమావధిగా అడుగులు వేస్తూ ప్రజల గుండెల్లో తనదైన ముద్ర వేసుకున్న నటసింహం నందమూరి బాలకృష్ణ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు అంటూ అచ్చెన్నాయుడు ట్వీట్ చేశారు. అటు బాలకృష్ణ సోదరి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు శుభాకాంక్షలు బ్రదర్! మీ కోరికలన్నీ నెరవేరి, మీరు కలలుగన్న అన్నింటా విజయాలు సాధించాలని కోరుకుంటున్నా. నీపై ఎల్లప్పుడూ దేవుడి ఆశీర్వాదాలు ఉండాలి అని పురంధేశ్వరి తన ట్వీట్‌లో పేర్కొన్నారు. అలాగే మాస్ మహారాజా రవితేజ కూడా బాలయ్యకు బర్త్‌డే విషెస్ తెలియజేశాడు. హ్యాపీ బర్త్‌డే బాలయ్య బాబు. ఈ ఏడాది కూడా మీకు అంతా మంచే జరగాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను. గొప్ప విజయాలు, మంచి ఆరోగ్యం, ఆనందంతో ఈ ఏడాది మీకు మరో అద్భుతమైన సంవత్సరంగా నిలిచిపోవాలని కోరుకుంటున్నాను అంటూ రవితేజ ట్వీట్ చేశారు.

## పవన్, లోకేశ్ శాఖలు ఖరారు

కొద్ది రోజులుగా పవన్ ప్రభుత్వంలో చేరుతారా లేదా అనే ఒక సందిగ్ధత కొనసాగింది. దీని పైన పవన్ క్లారిటీ ఇచ్చారు. అటు లోకేశ్ సైతం మంత్రివర్గంలో చేరనున్నారు. కొత్త ప్రభుత్వంలో ఇద్దరి పాత్ర పైన స్పష్టత వచ్చింది. ఎన్నికల హామీల అమలు..మూడు పార్టీల సమన్వయం ఈ ఇద్దరికి కీలకంగా మారనుంది. ఇద్దరి శాఖలు ఖరారయ్యాయి.

చంద్రబాబు కసరత్తు : ఏపీలో ఈ సారి పాలన - మిత్రపక్షాలతో సమన్వయం చంద్రబాబు సమర్ధతకు పరీక్షగా మారుతోంది. జనసేన, బీజేపీ నుంచి మంత్రుల సంఖ్య..శాఖల పైన ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారు. పవన్, బీజేపీ ముఖ్య నేతలతో చర్చించారు, 12న ముఖ్యమంత్రిగా చంద్రబాబు, పవన్ డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. టీడీపీ నుంచి 135 గెలవటం..అందునా గెలిచిన వారిలో సీనియర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం తో మంత్రుల ఎంపిక పైన చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. సామాజిక -ప్రాంతీయ సమీకరణాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు.

మూడు పార్టీలకు పదవులు : ఇక..జనసేనాని పవన్ కల్యాణ్ ప్రభుత్వంలో చేరాలని నిర్ణయించారు. ప్రస్తుతం చేతిలో సినిమాలు ఉండటంతో మంత్రివర్గంలో చేరాలా వద్దా అనే అంశం పైన పవన్ కొద్ది రోజులుగా డైలమాలో ఉన్నారు. అయితే, ప్రజలకు ఇచ్చిన హామీల అమల్లో భాగంగా ప్రభుత్వంలో చేరాలని నిర్ణయించారు. తాజాగా, ఒక జాతీయ మీడియాతో పవన్ ఈ విషయాన్ని స్పష్టం చేసారు. ఇదే అంశం పైన చంద్రబాబు - పవన్ మధ్య చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. జనసేనకు నాలుగు మంత్రి పదవులు దక్కనున్నట్లు సమాచారం. జనసేన నుంచి ఎవరికి మంత్రి పదవులు ఇవ్వాలి.. ఏ శాఖలు ఇవ్వాలనే దాని పైన ఇద్దరూ ఒక నిర్ణయానికి వచ్చారు.

### పవన్ -లోకేశ్ శాఖలు :

దీంతో..పవన్ కల్యాణ్ మంత్రివర్గంలో చేరటం ఖాయమైంది. డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కు హోం - గ్రామీణాభివృద్ధి శాఖలు ఖరారు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. కేంద్రంలో జనసేనకు మంత్రి పదవి దక్కకపోవటంతో ఏపీలో జనసేనకు 4-5 శాఖలు కేటాయించాలని పవన్ కోరినట్లు తెలుస్తోంది. ఇక..నారా లోకేశ్ కు ఐటీ, పరిశ్రమలు, పట్టణాభివృద్ధి శాఖలు ఇవ్వనున్నట్లు సమాచారం. అయితే, ఈ సారి రాజధాని - యువతకు ఉపాధి కల్పన కీలకం కావటంతో ఈ శాఖలు కేటాయిస్తున్నట్లు కనిపిస్తోంది. అమరావతి నిర్మాణం సైతం పట్టణాభివృద్ధి పరిధిలోకి రానుంది. రాజధాని కోసం ప్రత్యేక సమయం కేటాయించాల్సి ఉండటంతో..లోకేష్ వద్దే ఉంచుతారా లేక, గతంలో పర్యవేక్షించిన నారాయణకు తిరిగి అప్పగిస్తారా అనేది స్పష్టత రావాల్సి ఉంది.

# బోలెడన్ని విశేషాలకు కేరాఫ్ ప్రమాణస్వీకారోత్సవం

మొదటి పేజి తరువాయి



ప్రధానిగా నరేంద్ర మోడీతో సహా 72 మంది కేంద్ర మంత్రివర్గం కొలువు తీరింది. సభ్యులందరూ ప్రమాణస్వీకారం పూర్తి చేశారు. దాదాపు మూడున్నర గంటల పాటు సాగిన ఈ వేడుకలో విశేషాలకు కొదవ లేదు. అంచనాలకు తగ్గట్లే మిత్రపక్షాలకు ఈసారి మంత్రివర్గంలో పెద్దపీట వేశారు. ప్రాధాన్యతను ఇచ్చారు. ఆ మాటకు వస్తే.. సొంత పార్టీ వారికి కాస్తంత ప్రాధాన్యత తగ్గించారని చెప్పక తప్పదు. ప్రమాణస్వీకారోత్సవ వేళ.. ఆసక్తికర ఐదు అంశాల్ని చూస్తే.. టాప్ 10 మెజార్టీ నేతల్లో నలుగురికి మంత్రిపదవులు సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించిన టాప్ 10 మంది ఎంపీల్లో నలుగురికి తాజాగా కేంద్ర మంత్రి పదవులు దక్కాయి. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. ఈసారి ఎన్నికల్లో 400 ప్లస్ సీట్ల టార్గెట్ పెట్టుకోవటం.. బీజేపీ సొంతంగా 370 సీట్లను సొంతం చేసుకోవటం లాంటివన్నీ కూడా మోడీ కారణంగానే సాగాయి. అయితే.. అలాంటి మోడీకి మాత్రం ఈసారి ఎన్నికల్లో ఆయన పోటీ చేసిన వారణాసిలో ఆదరణ తగ్గింది. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఆయన మెజార్టీ భారీగా తగ్గటమే దీనికి కారణం. ఇందుకు భిన్నంగా మోడీకి అత్యంత సన్నిహితుడైన అమిత్ షా మాత్రం టాప్ 10 మెజార్టీ సాధించిన ఎంపీల్లో ఒకరిగా నిలవటం విశేషం. అత్యధిక మెజార్టీలు సాధించి.. తాజాగా మంత్రి పదవుల్ని సొంతం చేసుకున్న నలుగురు ఎవరంటే.. అమిత్ షా, శివరాజ్ సింగ్ చౌహాన్, జ్యోతిరాదిత్య సింధియా, సీఆర్ పాటిల్. అమిత్ షా గాంధీ నగర్ నియోజకవర్గంనుంచి 7.44 లక్షలకు పైగా మెజార్టీని సాధిస్తే.. జ్యోతిరాదిత్య సింధియా 5.40 లక్షలకు పైగా ఓట్ల మెజార్టీని సొంతం చేసుకున్నారు. మధ్యప్రదేశ్ లోని గుణ నియోజకవర్గం నుంచి ఆయన బరిలోకి దిగారు. సీఆర్ పాటిల్ విషయానికి వస్తే గుజరాత్ లోని నవ్ సారి నుంచి 7.73 లక్షల ఓట్లకు పైగా మెజార్టీని సాధించారు. %బూశ్రీంశీ =ఘుం% - బండికి మంత్రి పదవి.. డ్యామేజ్ కంట్రోల్ చర్యనా? అత్యధికులు హిందీ.. కొందరే ఇంగ్లిషు ప్రధానమంత్రిగా మోడీ మొదలు కొని మంత్రి వర్గంలో మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన వారిలో అత్యధికులు హిందీలోనే ప్రమాణస్వీకారం చేశారు. కొద్ది మంది మాత్రమే ఇంగ్లిషులో చేశారు. ఏపీకి చెందిన ఇద్దరు తెలుగుదేశం ఎంపీలు (కింజరపు రామ్మోహన్ నాయుడు, చంద్రశేఖర్ పెమ్మసాని) ఇంగ్లిషులో ప్రమాణస్వీకారం చేశారు. బీజేపీకి చెందిన ఏపీలోని నరసాపురం నుంచి విజయం సాధించిన ఎంపీ శ్రీనివాస వర్మ హిందీలో ప్రమాణస్వీకారం చేశారు. తెలంగాణ నుంచి కేంద్రమంత్రి పదవుల్నిసొంతం చేసుకున్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు ఇద్దరు హిందీలోనే ప్రమాణస్వీకారం చేశారు. తడబడ్డ మంత్రులు ఎక్కువే ప్రమాణస్వీకారం వేళ తడబడే అలవాటు కొందరిలో ఉంటుంది. ఎంపీలతో పోలిస్తే ఎమ్మెల్యేలు.. ఎమ్మెల్సీల్లో ఎక్కువగా కనిపిస్తూ ఉంటారు. అయితే..మంత్రుల హోదాల్లోకి వెళ్లిన వారు తమ ప్రమాణస్వీకార వేళ తడబడటం చాలా చాలా తక్కువగా కనిపిస్తూ ఉంటుంది. అయితే.. మోడీ మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న 72 మంది మంత్రుల్లో దాదాపు తొమ్మిది మంది వరకు తడబడటం విశేషం. కేంద్రమంత్రిగా 2014 నుంచి వరుసగా చోటు దక్కించుకున్న కిరణ్ రిజుజు లాంటి సీనియర్ నేత సైతం తడబడటం విశేషం. పంచకట్టెతో అదరగొట్టిన సురేశ్ గోపీ దక్షిణాదిన అందునా కేరళ.. కర్ణాటక.. తమిళ ప్రజలు తమ కల్చర్ ను ఎంతలా ఇష్టపడతారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం ఉండదు. మన సంప్రదాయ పంచెనుకట్టుకోవటానికి తెలుగువారు అస్సలు ఇష్టపడరు. అదే తమిళులు అయితే వేదిక ఏదైనా వాటిని ధరించి వెళ్లేందుకు అస్సలు వెనుకాడరు. మలయాళీలు కూడా ఇందుకు మినహాయింపుకాదు. కేరళలో తొలిసారి బీజేపీ తరఫునఎంపీగా ఎన్నికైన ఘతను సాధించిన సినీ నటుడు సురేశ్ గోపీ తన ప్రమాణ స్వీకారోత్సవానికి సంప్రదాయ పంచెకట్టులోనే హాజరై అలరించారు.మిగిలినవారికి భిన్నంగా కనిపించారు. ఇలాంటి తీరు మన తెలుగు నేతల్లో కాగడా పట్టి వెతికినా కనిపించదని చెప్పాలి. యూపీ.. బిహార్ లకే ఎక్కువ మంత్రి పదవులు కమలనాథులు కలలు కన్న 370 సీట్లు రాకపోవటానికి.. ఎన్డీయే మొత్తం కలిపి 400ప్లస్ సీట్లు రాకపోవటానికి కారణం యూపీ.. బిహార్ లో ఆ పార్టీకి అనుకున్న సీట్లు రాకపోవటం. ఈ రెండు రాష్ట్రాల్లో తగినన్ని సీట్లు వచ్చి ఉంటే.. 400ప్లస్ కాకుండా.. కూటమి మొత్తం కలిపి 370 సీట్లు వచ్చే వీలుండేది. అయితే.. కేంద్ర కేబినెట్ లో ఈ రెండు రాష్ట్రాలకు పెద్దపీట వేయటం గమనార్హం. యూపీలో బీజేపీకి బాగా దెబ్బ తిన్నప్పటికీ ఆ రాష్ట్రానికి మంత్రి వర్గంలో తొమ్మిది స్థానాలు కేటాయించారు. బిహార్ విషయానికి వస్తే 8 పదవులు కట్టబెట్టారు. మహారాష్ట్రకు 6, గుజరాత్ కు 5, మధ్యప్రదేశ్ కు 5, కర్ణాటకకు 5, రాజస్థాన్ కు 5, ఒడిశాకు 2, ఏపీకి 3, తెలంగాణకు 2 మంత్రి పదవులు కేటాయించారు.

# చంద్రబాబు, పవన్ కు మోదీ బిగ్ టాస్క్ - టార్గెట్ రేవంత్..!!

మొదటి పేజి తరువాయి

కేంద్రంలో మోదీ ప్రభుత్వం కొలువు తీరింది. ఏపీలో ఈ నెల 12న చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కేంద్రంలో టీడీపీ, జనసేన భాగస్వాములుగా ఉన్నాయి. బీజేపీకి గతం కంటే సీట్లు తగ్గటంతో రానున్న రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాల పైన మోదీ ఫోకస్ చేసారు. అందులో భాగంగా చంద్రబాబు, పవన్ ద్వారా మోదీ ఆపరేషన్ తెలంగాణ కు సిద్దమయ్యారు.

తెలంగాణ పై ఫోకస్

ఏపీలో చంద్రబాబుతో జత కట్టిన బీజేపీ అధికారంలో భాగస్వామి అయింది. ఏపీలో ఏకపక్షంగా కూటమి విజయం సాధించింది. ఏపీలో ప్రభుత్వం ఏర్పాటు తరువాత ఎన్నికల్లో ఇచ్చిన హామీల పైన చంద్రబాబు ఫోకస్ చేయనున్నారు. ఇదే సమయంలో తెలంగాణలోనూ టీడీపీకి ఇంకా కేడర్ ఉంది. ఏపీలో ఎన్నికల సమయంలో తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్ లో స్థిర పడిన ఏపీ ఓటర్లు మెజార్టీ సంఖ్యలో కూటమికి మద్దతుగా సొంత రాష్ట్రానికి వచ్చి ఓట్లు వేసారు. ఇక, తెలంగాణలో అసెంబ్లీ..పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అనూహ్యంగా పురోగతి సాధించింది. ఎనిమిది సీట్లు గెలుచుకుంది.



దీంతో..దక్షిణాదిన ఇప్పుడు తెలంగాణ పైన బీజేపీ నాయకత్వం ప్రత్యేకంగా ఫోకస్ చేసింది.

టీడీపీతో కలిసి పోటీ

తెలంగాణలో రాజకీయంగా బలపడాలనేది బీజేపీ లక్ష్యం. ఇందు కోసం అసెంబ్లీ ఎన్నికల్లో జనసేనతో బీజేపీ కలిసి పోటీ చేసింది. ఆశించిన ఫలితాలు రాలేదు. కానీ, ఒంటరిగా పోటీ చేసినా.. పార్లమెంట్ ఎన్నికల్లో ఎనిమిది సీట్లు గెలుచుకుంది. దీంతో...పార్టీని రాష్ట్రంలో సంస్థాగతంగా బలోపేతం చేసి..వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బలం పెంచుకోవాలనేది బీజేపీ వ్యూహం. వచ్చే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో ఎలాగైనా మేయర్ పీఠం దక్కించుకోవాలని బీజేపీ లక్ష్యంగా నిర్ణయించుకుంది. 2020లో జరిగిన గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ 44 స్థానాలు గెలుచుకుంది. కానీ, వచ్చే ఏడాది జరగనున్న గ్రేటర్ ఎన్నికల్లో టీడీపీ, జనసేన తో కలిసి వెళ్లటం ద్వారా లక్ష్యం చేరుకుంటామని బీజేపీ భావిస్తోంది.

గ్రేటర్ పీఠం పై గురి

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏపీ ప్రాంత వాసుల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వచ్చే గ్రేటర్ ఎన్నికల కోసం కాంగ్రెస్ ఇప్పటికే బీఆర్ఎస్ నేతలను తమ వైపు తిప్పుకొనే ప్రయత్నం చేస్తోంది. పలువురిని పార్టీలో చేర్చుకుంది. గ్రేటర్ తో పాటుగా స్థానిక ఎన్నికల్లో విజయం రేవంత్ కు ప్రతిష్టాత్మకంగా మారుతోంది. అయితే, సికింద్రాబాద్ - మల్కాజ్ గిరి ఎంపీ స్థానాలు బీజేపీ గెలిచింది. బీజేపీకి ఉన్న మద్దతుకు టీడీపీ, జనసేన బలం తోడు అయితే గ్రేటర్ పీఠం దక్కటం ఖాయమని లెక్కలు వేస్తున్నారు. అందులో భాగంగానే చంద్రబాబు తాజాగా తెలంగాణ లోనే పార్టీ బలోపేతం పైన చర్యలు మొదలు పెట్టారని చెబుతున్నారు. దీంతో..రేవంత్ లక్ష్యంగా బీజేపీ రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ తో కలిసి చేస్తున్న రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది.

# విధేయతకు పెద్దపీట!

మొదటి పేజి తరువాయి

జి.కిషన్‌రెడ్డి కేబినెట్ మంత్రిగా, బండి సంజయ్ సహాయ మంత్రిగా నియమితుల య్యారు. ఇందులో కిషన్‌రెడ్డి రాష్ట్ర రాజధానిలోని సికింద్రాబాద్ నుంచి గెలవగా.. సంజయ్ ఉత్తర తెలంగాణలోని కరీంనగర్ నుంచి విజయం సాధించారు. ఇద్దరూ కూడా తమ నియోజకవర్గాల్లో వరుసగా రెండోసారి ఎంపీగా గెలిచినవారే. మోదీ మూడో కేబినెట్‌లో రాష్ట్రం నుంచి ఇద్దరికి అవకాశం లభించడం పట్ల బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రంలో పట్టుసాధించడంతో..

2019లో బీజేపీ తెలంగాణలో 4 ఎంపీ సీట్లను గెలుచుకున్న విషయం తెలిసిందే. దీంతో రాష్ట్రం నుంచి కిషన్‌రెడ్డికి తొలుత కేంద్ర సహాయ మంత్రిగా పదవి వరించింది. తర్వాత కేంద్ర కేబినెట్ మంత్రిగా ప్రమోషన్ అందింది. తాజా లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు గెలిచారు. వీరిలో కిషన్‌రెడ్డి, సంజయ్, ధర్మపురి అర్వింద్, కొండా విశ్వేశ్వ ర్‌రెడ్డి, గోడెం నగేశ్ రెండోసారి ఎంపీలుగా గెలవగా.. డీకే అరుణ, ఈటల రాజేందర్, ఎం.రఘునందన్‌రావు తొలిసారి లోక్‌సభకు ఎన్నికయ్యారు. కేంద్ర కేబినెట్‌లో చోటు కోసం కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్. డీకే అరుణ మధ్య పోటీ నెలకొంది. మిగతా వారు కూడా పదవిపై ఆశలు పెట్టుకున్నారు. ఈ క్రమంలో బీజేపీ జాతీయ నాయకత్వం గట్టి కసరత్తే చేసింది. పార్టీకి ముందు నుంచీ విధేయులుగా ఉండటం, రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయడంలో కిషన్‌రెడ్డి, సంజయ్‌ల కృషి దోహదపడటాన్ని పరిగణనలోకి తీసుకుంది.

అనుభవం, సీనియారిటీతో..

కిషన్‌రెడ్డి నాలుగు సార్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా సేవలు అందించారు. గత కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. కరోనా టైంలో కేంద్రమంత్రిగా ఢిల్లీ కేంద్రంగా కంట్రోల్ రూంలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. అధిష్టానానికి నమ్మిన బంటుగా ఉ న్నారు. కేంద్రమంత్రిగా, రాష్ట్ర అధ్యక్షుడిగా ఉంటూ.. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో, లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి సీట్లు పెరగడానికి కృషి చేశారు. ఈ అంశాలన్నీ కలసివచ్చి కిషన్‌రెడ్డిని మరోసారి కేంద్ర కేబినెట్ మంత్రి పదవి వరించింది.

దూకుడుగా పార్టీ బలోపేతంతో..

2019లో కరీంనగర్ ఎంపీగా సంచలన విజయం సాధించిన బండి సంజయ్.. పార్టీ రాష్ట్ర అధ్యక్షు డిగా నియామకమైన తర్వాత దూకుడుగా వ్యవహ రించారు. అప్పట్లో అధికార బీఆర్ఎస్‌ను, కాంగ్రెస్ పార్టీని ఇరకాటంలో పెట్టేలా పోరాటాలు చేశారు. పార్టీపై తనదైన ముద్ర వేశారు. పలుమార్లు మోదీ, అమిత్ షాలతో శభాష్ అనిపించుకున్నారు. రాష్ట్రంలో బీజేపీ ఇంత బలోపేతం కావడానికి బండి సంజయ్ కూడా కారణమని ఆ పార్టీ శ్రేణులు చెప్తుంటాయి. దీనికితోడు తొలి నుంచీ ఆర్ఎస్ఎస్‌లో కొనసాగడం, పార్టీ పట్ల విధేయత వంటివి కూడా బండి సంజయ్‌కు కలిసివచ్చాయి. కేంద్ర మంత్రిగా అవకాశం దక్కింది.

ఏపీ నుంచి ముగ్గురికి..

ఆంధ్రప్రదేశ్ నుంచి ముగ్గురు ఎంపీలకు కేంద్ర మంత్రి పదవులు దక్కాయి. ఎన్డీయే కూటమిలోని పొత్తు మేరకు ఇద్దరు టీడీపీ ఎంపీలకు అవకాశం వచ్చింది. ఇందులో మూడు సార్లు ఎంపీగా గెలిచిన రామ్మోహన్‌నాయుడు, తొలిసారి గెలిచిన పెమ్మ సాని ఉన్నారు. ఇక బీజేపీ ఎంపీ శ్రీనివాసవర్మకు కేంద్ర కేబినెట్‌లో చోటు దక్కింది. 1991 నుంచీ పార్టీలో పనిచేస్తున్న ఆయన సీనియారిటీ, విధేయతను దృష్టిలో పెట్టుకొని అవకాశం ఇచ్చారు. మొత్తంగా ఈసారి తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురికి కేంద్ర మంత్రి పదవులు లభించడం గమనార్హం.

ఉదయం ఫోన్‌లు.. మధ్యాహ్నం తేనీటి విందు..

ఆదివారం ఉదయం పది గంటల నుంచే మంత్రులుగా ఎంపికైన ఎంపీలకు ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి ఫోన్లు వెళ్లాయి. మధ్యాహ్నం నుంచే అందుబాటులో ఉండాలని ఆ ఎంపీలకు సమాచారం ఇచ్చారు. లోక్ కల్యాణ్ మార్గ్‌లోని ప్రధాని నివాసంలో భేటీకి రావాలని సూచించారు. దీంతో కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఇతర ఎంపీలు అక్కడికి చేరుకున్నారు. కేంద్ర మంత్రులుగా ఎంపికైన అందరినీ ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా అభినందించారు. మధ్యాహ్నం పన్నెండున్నర గంటల సమయంలో ప్రధాని తేనీటి విందు ఇచ్చారు. తర్వాత పలు అంశాలపై మార్గనిర్దేశం చేశారు. 'వికసిత్ భారత్' లక్ష్యంగా పనిచేయాలని, 100 రోజుల ఎజెండాను అమలు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని సూచించారు. తర్వాత అంతా రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వెళ్లారు.

### హిందీలో ప్రమాణ స్వీకారం

కేంద్ర మంత్రులుగా కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఇద్దరూ హిందీలో ఈశ్వరుని సాక్షిగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరు ప్రమాణం చేస్తున్న సమయంలో కార్యక్రమానికి హాజ రైన కార్యకర్తలు 'జై శ్రీరామ్' అంటూ పెద్దపె ట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం నుంచి ఎంపీలు డీకే అరుణ, గోడెం నగేశ్, ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, రఘునందన్‌రావుతో పాటు బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు.

## జనసేనకు నాలుగు మంత్రి పదవులు!

మొదటి పేజి తరువాయి

మంత్రి పదవుల కేటాయింపు ఉంటుందని ఆ పార్టీకి చంద్రబాబు నుంచి స్పష్టమైన సంకేతాలు వచ్చాయి. కేంద్ర కేబినెట్‌లో రాష్ట్రానికి దక్కే పదవులతో పాటు రాష్ట్ర మంత్రివర్గంలో బీజేపీకి కేటాయించే పదవులను బట్టి జనసేనకు ఐదో మంత్రి పదవి ఆధారపడి ఉన్నట్లు తెలుస్తోంది. నిజానికి.. కేంద్రమంత్రి పదవులతో పాటు రాష్ట్ర మంత్రివర్గంలోనూ ఏ పార్టీకి ఎన్ని పదవులన్న దానిపై శనివారమే కొంత స్పష్టత వస్తుందని భావించినప్పటికీ.. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఇద్దరూ రాజకీయేతర కార్యక్రమాలతో బిజీగా ఉండడంతో ఇరువురి మధ్య ఈ అంశం చర్చకు రాలేదని జనసేన వర్గాలు తెలిపాయి. మరోవైపు.. రాష్ట్ర కేబినెట్‌లో జనసేన నుంచి అధినేత పవన్‌కళ్యాణ్‌తో పాటు పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తప్పక ఉంటారని పార్టీలో జోరుగా చర్చ జరుగుతోంది. అలాగే, జనసేనలో మిగిలిన పదవులు ఎవరికన్నది టీడీపీలో మంత్రి పదవుల కేటాయింపుపై ఆధారపడి ఉంది. అయితే, పవన్ ఇప్పటివరకు ఎవరికీ మంత్రి పదవులపై హామీ ఇవ్వలేదని.. చంద్రబాబుతో భేటీ అనంతరమే ఆయన ఆ వివరాలు వెల్లడిస్తారని పార్టీలో చర్చ జరుగుతోంది.

### వీరే ఆశావహులు..

ఈ ఎన్నికల్లో జనసేన పోటీచేసిన మొత్తం 21 స్థానాల్లో 15 ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలతో పాటు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలోనే పోటీచేసింది. దీంతో.. పవన్, నాదెండ్లకు కాకుండా జనసేనకు ఇంకెన్ని మంత్రి పదవులు దక్కినా అవి ఆ మూడు జిల్లాలోని వారికే ఇచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ జనసేనకు ఐదో మంత్రి పదవి దక్కిన పక్షంలో విజయనగరం జిల్లా నెలిమర్ల నుంచి గెలిచిన లోకం నాగమాధవి లేదా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులలో ఒకరికి అవకాశం కల్పించే అవకాశం ఉంది. ఇక జనసేనలో కొణతాల రామకృష్ణ, సుందరపు విజయకుమార్, దేవవరప్రసాద్, కందుల దుర్గేష్, బొమ్మిడి నారాయణ నాయకర్ మంత్రి పదవుల రేసులో ఉన్నారు.

## తెలంగాణకు నూతన డీజీపీ - రేవంత్ మార్క్ ఎంపిక..!!

మొదటి పేజి తరువాయి

తెలంగాణ ప్రభుత్వంలో కీలక స్థానంలో ఉన్న పలువురు ముఖ్య అధికారులను మార్చాలని రేవంత్ భావిస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగా కొత్త బిజెపి నియామకం ఖాయమని తెలుస్తుంది. కొత్త డీజీపీగా రేవంత్ ఇప్పటికే పేరు ఖరారు చేసినట్లు సమాచారం. మరి కొందరు అధికారుల మార్పు ఖాయమైంది. బదిలీలపై కసరత్తు : రాష్ట్రంలో భారీగా ఐఏఎస్, ఐపీఎస్ బదిలీలు జరగనున్నాయి. సామాజిక న్యాయంతో పాటుగా సిన్సియారిటీకి ప్రాధాన్యత ఇస్తూ సీనియర్ ఐపీఎస్ ల బదిలీల జాబితా సిద్ధమవుతోంది. రాష్ట్రానికి మరో రెండు డీజీ ర్యాంకులు ఇవ్వనున్నట్లు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో రవి గుప్తా, అంజనీ కుమార్, సివి ఆనంద్, జితేందర్లు డీజి హోదాలో ఉన్నారు. 1991 బ్యాచ్ ఐపీఎస్ అధికారి రాజీవ్ రతన్ ఇటీవలే మరణించారు. సందీప్ శాండిల్య పదవి విరమణ పొందారు. జితేందర్ కు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ బాధ్యతలను అప్పగించారు. అంజనీ కుమార్ ను రోడ్డు సేఫ్టీ బిజీగా పరిమితం చేశారు. డీజీపీగా శివధర్ రెడ్డికి ఛాన్స్ : తాజాగా డీజీ హోదాలో చోటుచేసుకున్న మార్పులతో 1994 బ్యాచ్ ఐపీఎస్ లో ఇద్దరిలో ఒకరికి డీజీ ర్యాంక్ దక్కే అవకాశం కనిపిస్తోంది.1994 బ్యాచ్ కు చెందిన అదనపు డీజీలు శివధర్ రెడ్డి, శిఖ గోయల్, కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, వినాయక ప్రభాకర్ ఆప్టేలలో ఇద్దరికీ డీజే రాంక్ దక్కనుంది. వీరిలో ఆప్టే కేంద్ర సర్వీస్ లో ఉన్నారు. దీంతో హైదరాబాద్ సీపీ శ్రీనివాస్ రెడ్డి, శివధర్ రెడ్డిలకు డీజే ర్యాంక్ దక్కే ఛాన్స్ కనిపిస్తోంది. ఈ సమీకరణలతో ప్రస్తుతం ఐబీ చీఫ్ గా ఉన్న శివధర్ రెడ్డికి రాష్ట్ర డిజిపిగా, ఎస్ బీ చీఫ్ గా కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఎంపిక లాంఛన ప్రాయమేనని పోలీస్ ఉన్నత స్థాయి వర్గాల్లో చర్చ జరుగుతుంది. సమూల ప్రక్షాళన : రాష్ట్ర పోలీస్ శాఖలో కీలక పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ముఖ్యంగా హైదరాపి లు, ట్రాఫిక్ కమిషనర్ వంటి ఖాళీలను సమర్ధులైన అధికారులకు అప్పగించేలా సన్నాహాలు జరుబాద్ ఏసిగుతున్నాయి. పోలీస్ కమిషనరేట్లు, జిల్లాలోనూ భారీ ఎత్తున పోలీస్ అధికారుల బదిలీల దిశగా కసరత్తు జరుగుతుంది. దీంతో పాటుగా రాష్ట్రంలో 9 పోలీస్ కమిషనరేట్ లలో మార్పులు చేర్పులు ఖాయమని చెప్తున్నారు. ఈ సమయంలో తెలంగాణకు కొత్త డిజిపి గా ఎవరు నియమితులు కాబోతున్నారనేది చర్చ అధికార వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

## ప్రజలు ఓడించినా జగన్ రక్తచరిత్ర ఆపడంలేదు: లోకేశ్

మొదటి పేజి తరువాయి

అయినా జగన్ తన రక్తచరిత్రను ఆపడంలేదు' అంటూ మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. టీడీపీ కర్నూలు నేత గౌరీనాథ్ హత్యను ఉద్దేశించి లోకేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు. బాబాయ్ ని చంపినట్లే జగన్ జనాలను చంపుతున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. జగన్ ఇప్పటికైనా హత్యా రాజకీయాలు ఆపేయాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అదేసమయంలో గౌరీనాథ్ హంతకులను వదిలే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. గౌరీనాథ్ కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడతామని, వైసీపీ దాడులకు చెక్ పెడతామని లోకేశ్ పేర్కొన్నారు.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కొమిరెడ్డి జ్యోతక్క జన్మదిన వేడుకలు



మెట్టుపల్లి (గౌతమ్ న్యూస్ ): మాజీ ఎమ్మెల్యే, మాజీ ఏఐసిసి సభ్యురాలు శ్రీమతి కొమిరెడ్డి జ్యోతక్క జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. సోమవారం మెట్పల్లి పట్టణంలోని ఆమె నివాస కార్యాలయంలో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పరితపించే జ్యోతక్క.. ఎల్లప్పుడు ఆయురారోగ్యాలతో ఉంటూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలోలి లిమున్సిపల్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్, మాజీ వైస్ చైర్మన్ బత్తుల లక్ష్మణ్, ఎండి రైస్, పొన్నాల ఎల్లేష్, లింగం, కాజా అజీమ్, పెంట ప్రణయ్, బర్ల వంశీ, రాజేందర్, ఫారుక్, తిరుసుల్లా నరేష్, అక్షయ్, మున్నా, శోభన్, సురేష్, శివ, ముత్యం, తదితరులు పాల్గొన్నారు

## ఫెర్టిలైజర్,విత్తన షాపులలో పోలీసు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు



బయ్యారం(గౌతమ్ న్యూస్ ): మండలంలోని రైతు మిత్ర విత్తన షాపు, రామచంద్రాపురం లోని సనా ట్రేడర్స్, శ్రీరామ ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాపులలో టాస్కోర్స్ టీం సోమవారం తనిఖీలు నిర్వహించడం జరిగినది. ఈ తనిఖీలో భాగంగా ఏఓ రాంజీ ఫార్మ్ డీటెయిల్ రిజిస్టర్, ఇన్వాయిస్ బిల్స్ ,క్యాష్ బిల్స్, ప్రిన్సిపల్ సర్టిఫికెట్, స్టాక్ బోర్డ్, ప్రైస్ బోర్డ్,జియో టి సర్టిఫికెట్లు క్షుణ్ణంగా పరిశీలించి ఏ కంపెనీ నుంచి ఎక్కడి నుండి సీడ్ సరఫరా అయ్యాయో అయా సెంటర్ల నుండి వాకబు చేయడంతో పాటు రామచంద్రాపురంలోని



శ్రీరామ ఫెర్టిలైజర్ అండ్ సీడ్స్ గోదామును తనిఖీ తనిఖీ చేసి ముందు జాగ్రత్తగా డీలర్లను ప్రికాషన్ చేయడం జరిగినది. ఈ టాస్క్ ఫోర్స్ టీంలో ఎస్సై జి ఉపేందర్ మాట్లాడుతూ షాప్ యజమానులు రోజువారి వీధిగా స్టాక్ బోర్డ్ మైంటైన్ చేయాలని, ఉప్పలపాడు, వెంకట్రాంపురం బాలాజీపేట, గౌరారం ,నర్సా తండా , సంగ్యాతండా , చోక్లాతండా లలో మొబైల్ వాహనాల మీద అపరిచిత వ్యక్తులు వచ్చి ఈ గ్రామాలలో అమాయక రైతులకు పత్తి, మిర్చి విత్తనాలు అమ్ముచున్నారని , రైతులు జాగ్రత్తగా ఉండి వారిని పట్టించినట్లయితే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బానోతు రాంజీ,వ్యవసాయ విస్తరణ అధికారి జి సురేష్, కానిస్టేబుల్ రమేష్ తదితరులు పాల్గొనడం జరిగినది.



## బడిబాట కార్యక్రమం కోసం ఇంటింటి సర్వే చేసిన ప్రధానోపాధ్యాయులు లింగమూర్తి



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్ ): మహబూబాబాద్ మండలం పర్వతగిరి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి రోజు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు లింగమూర్తి అన్నారు. పర్వతగిరిలోని సోమ్లా తండా, లక్ష్మ తండా, భూరుకుంటా తండాలలో తిరిగి ఇంటింటికి సర్వే చేసి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అన్ని సదుపాయాలు ఉంటాయని విద్యార్థుల తల్లిదండ్రులు కూడా గమనించాలని ఉపాధ్యాయులు వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమీల, రాణి, గీత, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల రాజశేఖర్ చేతుల మీదుగా " ప్రకృతి హరిత దీక్ష " తీసుకున్న విద్యార్థి పారుల్

### రామవరం అంబేద్కర్ పార్కులో మొక్కలు నాటిన పారుల్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్ ): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, రామవరం పట్టణం లోనీ ప్రముఖ రక్త దాత, సమాజ సేవకులు కన్నా దంపతుల కుమార్తె కుమారి పారుల్ యొక్క పుట్టినరోజుకి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు మొక్కల రాజశేఖర్ గారిచే పాపకు "ప్రకృతి హరిత దీక్ష" ను ఇవ్వటం జరిగినది మరియు ఈ పాప చే ఆరు మొక్కలు రామవరం పట్టణం లో ఉన్నటువంటి అంబేద్కర్ పార్క్ ఆవరణలో నాటించడం జరిగినది, సెంట్ మేరీ హై స్కూల్ కొత్తగూడెంలో తొమ్మిదో తరగతి చదువుకుంటున్న కుమారి పారుల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతి నీ కాపాడుటకు తను భవిష్యత్ లో వేలాది మొక్కలు నాటు తాన ని,వాటిని పోషించి మహా వృక్షాలుగా చేస్తానని తను అన్నందుకు సంగం వెంకట పుల్లయ్య, లగడపాటి రమేష్ చంద్, మొక్కల వెంకటయ్య, సుగుణరావు, బరిగెల భూపేష్, గండపనేని సతీష్, ఇంగ్లీష్ మీడియా బాలు నాయక్, యంగ్ ఇండియన్ జె బి బాలు, యోగ కమల రాణి,తూముల శ్రీనివాస్, ఎస్.కె గౌస్ బాయ్, ముస్తఫా, అశోక్ చౌహాన్, సామర్ల సమ్మయ్య ప్రకృతి ప్రేమికులు తదితరులు పాపలు అభినందించారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. వర్షాకాలం మూడు నెలలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి.

ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్ ): ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: ఆర్ అండ్ బి, ఇరిగేషన్ , పంచాయతీ రాజ్ శాఖల అధికారులు వెంటనే మరమ్మత్తు పనులను ప్రారంభించాలని ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్





ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవిన్యూశాఖకుసంబంధించినవి (20), ఉద్యోగాలకు సంబంధించినవి (09), పెన్షన్ కు సంబంధించినవి (09), ఇతర శాఖలకు సంబంధించినవి (17), మొత్తం (55) దరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ,ఆర్డీవో సత్యపాల్ రెడ్డి లతో కలిసి దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలం మూడు నెలలు జిల్లా అధికారులు , నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.ఆర్ అండ్ బి , ఇరిగేషన్ , పంచాయతీ రాజ్ శాఖల అధికారులు వెంటనే మరమ్మత్తు పనులను ప్రారంభించాలని , వర్షాల నేపథ్యంలో రెడ్ జోన్ లో ఉండే ప్రాంతాల పై అధికారులు అప్రమత్తంగా ఉండాలని తమ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ శ్రీనివాస్ కుమార్, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, జిల్లా పశువైద్యాదికారి జె రవికుమార్, డి ఈ ఈ టీజి ఎస్పీడీసీఎల్ పినాగేశ్వరరావు , డి ఐ ఓ ఇరిగేషన్ డి



అప్పలనాయుడు, డి ఈ ఓ పాణిని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ చంద్ర, మత్స్య శాఖ అధికారి శ్రీపతి,డి సి ఓ సర్దార్ సింగ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సారా బెల్లం ముసుగులో ఎక్సైజ్ దందా!!

### నష్టపోతున్న వ్యాపారస్తులు!! బదిలీల కోసం ప్రమోషన్ కోసం ఎక్సైజ్ శాఖ వీరంగం!! గిరిజన పట్ల వ్యాపారస్తుల పట్ల ఎక్సైజ్ కక్ష సాధింపు!!




నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్ ): నాటు సారా ఆరోగ్యానికి ప్రమాదం మద్యపానం ప్రమాదమే గుట్కా పాన్ మసాలా కల్తీకల్లు మానవుని మనుగడకు ప్రమాదకరమైన మత్తు పదార్థాలు అయినప్పటికీ వాటిపైన లేని చిత్తశుద్ధి ఎక్సైజ్ అధికారులు



ఈ మధ్యకాలంలో కేవలం హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు వివాహ శుభాకాంక్షలు పిండి రుచులు పండుగలు వంటి తీపి పదార్థాల కోసం ఉపయోగించే నాణ్యమైన బెల్లం కిరాణం షాపులో అమ్ముతున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు కేవలం సారా బెల్లం తో నా హైడ్రామాలు చేస్తూ విర్రవీగుతున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు, ఏదో ఒక పని చేయాలని స్వార్థం కోసం ఎక్సైజ్ శాఖ బెల్లం పేరుతోనా ప్రతినిత్యం వ్యాపారస్తులను వేధింపులకు గురి చేస్తుందని తీవ్రమైన ఆరోపణలు వస్తున్నాయి, ఈ శాఖ పట్ల ప్రజలు పూర్తిస్థాయిలో వ్యతిరేకత ఉంది తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలు ఈ మధ్యకాలంలో అవినీతికి పాల్పడుతూ ఇష్టారాజ్యంగా చెలగాటం ఆడుతున్నప్పటికీ కేవలం ఎక్సైజ్ అండ్ ప్రొఫెషనల్ వనపర్తి జిల్లా శాఖ మారుమూల ప్రాంతాల్లోని గిరిజనుల పట్ల వనపర్తి జిల్లాలోని వర్తక సంఘం వ్యాపారస్తుల పట్ల కిరాణం షాపుల్లో బెల్లం అమ్మకాలను అరికట్టాలని సారా తయారకు ఉపయోగించే బెల్లం అమ్ముతున్నారని స్థానిక ఎక్సైజ్ అధికారులు ప్రతినిత్యం వనపర్తి జిల్లాలోని కిరాణం షాపుల్లో ఇష్టారాజ్యంగా దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అదేవిధంగా గిరిజన ప్రాంతాల్లో సారాకు ఉపయోగించే బెల్లం ఉపయోగించక పోయినా కూడా ఎక్సైజ్ అధికారులు గతంలో పట్టుకున్న బెల్లాన్ని తిరిగి చూపిస్తూ కేసులు నమోదు చేస్తున్నారని వనపర్తి జిల్లాలోని వివిధ గిరిజన తండాలకు చెందిన గిరిజనులు గిరిజన నాయకులు ఆరోపిస్తున్నారు, సారాయికి ఉపయోగించే బెల్లం ఏ విధంగా ఉంటుందో కిరాణా షాపుల్లో వ్యాపారస్తులు అమ్ముకునే బెల్లం ప్రజలకు వివిధ శుభకార్యాలకు తీపి పదార్థాల కోసం అనేక రకాలుగా బెల్లం కొనుగోలు చేస్తున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ వ్యాపారస్తులపై కోరడ గులిపిస్తూ కొంతమంది తప్పుడు



ప్రచారం వల్ల వర్తక సంఘ వ్యాపారస్తులను కిరాణా షాప్ యజమానులను జీవనోపాధి లేకుండా చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి, ఒకవేళ సారకు ఉపయోగించే బెల్లం ఉంటే పట్టుకొని అరెస్టు చేయాలి కానీ ప్రజలు నిత్యం ఉపయోగించే నాణ్యమైన బెల్లం వాడుతున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు చేయడం ఎంతవరకు సమన్ చేశామని వ్యాపారస్తులు వాపోతున్నారు, ఈ మధ్యకాలంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని ఒక ఎక్సైజ్ అధికారి తన బదిలీ కోసం గిరిజనులను వ్యాపారస్తులను ముప్పు తిప్పలు పెడుతున్నారని విమర్శలు వస్తున్నాయి, చెప్పేది ఒకటి చేసేది ఒకటి ఆయన వీరంగం పట్ల వ్యాపారస్తులు గ్ తీవ్ర ఆవేదనతో ఆవేశంతో తమ బాధను కష్టాలను ఏ నాధుడు పట్టించుకోవడంలేదని అంటున్నారు, ఈ రాష్ట్రంలో ప్రతి ప్రభుత్వ శాఖ మామూళ్ల మత్తులో చిక్కుకొని ప్రభుత్వానికి ప్రతి నెల కోట్ల రూపాయల నష్టం చేస్తున్న ప్రభుత్వ శాఖల్లో ఏకైక శాఖ ఎక్సైజ్ శాఖగా పేరుంది, ఈ శాఖ పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకు చిత్తశుద్ధి లేదని ఈ మధ్యకాలంలో ఏసీబీ దాడులు జరుగుతున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ పైన దాడులు జరగపోవడానికి ప్రధాన కారణం ఎవరు అన్న సంగతి ప్రజలు ప్రశ్నిస్తున్నారు, ఈ శాఖ పైన త్వరలోనే ఏసీబీ అధికారులు దాడి చేయక తప్పదని గిరిజనులు హెచ్చరిస్తున్నారు, దేశంలో రాష్ట్రంలో కోట్ల రూపాయల కుంభకోణం అవినీతి తిమింగలాలు రాజ్యమేలుతున్నప్పటికీ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో నాగర్ కర్నూల్, కొల్లాపూర్, గద్వాల, నారాయణపేట, జిల్లాలో బెల్లం విక్రయాలను ఎక్సైజ్ శాఖ అధికారులు కేవలం నల్ల బెల్లం సారా కు ఉపయోగించే బెల్లం మాత్రమే పట్టుకొని అరెస్టు చేస్తున్నారు కానీ వనపర్తి జిల్లాలో ఏకంగా ఏ కిరాణా షాపులో కూడా బెల్లం అమ్మకాలను ఎక్సైజ్ శాఖ అధికారులు అమ్మకుండా నిషేధించడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, ఎక్సైజ్ శాఖ అధికారులు అంత ప్రేమ ఉంటే బార్ అండ్ రెస్టారెంట్, వైన్ షాపుల్లో అక్రమ మద్యమం అధిక ధరలకు విక్రయాలు, ప్రతి నెల కళ్ళు సొసైటీల దగ్గర వైన్ షాప్ యజమానుల దగ్గర మామూళ్లు తీసుకొని ఎందుకు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని బెల్టు షాపులు విచ్చలవిడిగా మద్యమం అధిక ధరలకు వికరిస్తున్నప్పటికీ శాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, ఎక్కడలేని రూల్స్ ఎక్కడలేని చట్టం వనపర్తి లో ఎందుకు వచ్చిందని వ్యాపారస్తులు గిరిజనులు ప్రశ్నిస్తున్నారు, నాటు సారా విక్రాయాలను అరికట్టాలని అందరికి ఉన్నప్పటికీ ఎక్సైజ్ శాఖ సంబంధిత మద్యమ షాపులు కళ్ళు సొసైటీలు కల్లు దుకాణాల పైన ఎందుకు దృష్టి పెట్టలేదని దీనికి సమాధానం చెప్పాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, కేవలం ప్రమోషన్ల కోసం బదిలీల కోసం వనపర్తి ఎక్సైజ్ శాఖ అధికారులు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి, ఎక్కడ చూసినా మూడు పువ్వులు ఆరు కాయలు అనే చందంగా ఎక్సైజ్ శాఖ తయారైందని చెప్పడంలో సందేశం లేదు, కొంతమంది వ్యాపారస్తులు గిట్టుబాటు కాక వాళ్ళ పైన ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయడం వాళ్ళ పబ్బం కడుపుకోవడానికి ప్రయత్నిస్తున్నారని వ్యాపారస్తులు అంటున్నారు, ఇదే తంతు కొనసాగితే ఎక్సైజ్ శాఖ అధికారులకు సమాచారం ఇస్తున్న



కొంతమంది దొంగ వ్యాపారస్తులను కట్టడి చేస్తామని బహిరంగంగా నిలదీస్తామని వ్యాపారస్తులు హెచ్చరిస్తున్నారు, ఒకరు స్వార్థం కోసం ఇతరులను బలిదానం చేయడం మంచిది కాదని ఏ రోజు ఎప్పుడో ఏమి జరుగుతుందో తెలియదని ఈ విషయాన్ని ఎక్సైజ్ శాఖకు ఇన్ఫార్మర్ గా పనిచేసే వ్యాపారస్తులు తప్పుడు పనులు మానుకోవాలని జిల్లాలోని వివిధ వ్యాపారస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు ఎక్సైజ్ శాఖ పైన విజిలెన్స్ అధికారులు ఏసీబీ అధికారుల గట్టినిగా పెట్టాలని జిల్లా కలెక్టర్ ఈ విషయం పైన రాజకీయాలకతీతంగా స్థానిక ఎమ్మెల్యే అధికార పార్టీ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఎక్సైజ్ శాఖను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలని ఇతర ప్రభుత్వ శాఖల కంటే పెను ప్రమాదం పెనుముప్పు గా మారిన ఎక్సైజ్ శాఖను పూర్తిగా రూపుమాపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, ఒకవేళ ప్రభుత్వం తక్షణమే ఎక్సైజ్ శాఖ పట్ల చర్యలు తీసుకోకపోతే ప్రజల తిరుగుబాటు గిరిజన తిరుగుబాటు తప్పదని గిరిజన సంఘం నాయకులు హెచ్చరిస్తున్నారు,

# గత ప్రభుత్వ హయాంలోని పనులు ప్రారంభించండి!!

### కలెక్టర్కు మాజీ మంత్రి వినతి!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్ ): వనపర్తి జిల్లా కేంద్రంలో సోమవారం మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి తో పాటు బి.ఆర్.ఎస్ ప్రజాప్రతినిదులతో కలసి నియోజకవర్గంలో వివిధ మండలాలలో జిల్లా కేంద్రములో గత టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల కు నిధులు మంజూరు అయ్యాయని పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు, జె.ఎన్.టి.యూ ఇంజనీరింగ్ కాలేజీ కోసం 5కోట్లు మొదటివిడత,రెండో విడత 32కోట్లు మంజూరి అయ్యాయి వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు, జిల్లా కేంద్రంలో బైపాసు రోడ్ పనులు ప్రారంభించాలని అగ్రికల్చర్ కాలేజీ ఒక కోటి 50లక్షలు మంజూరు ఉన్నాయి వెంటనే చేపట్టాలని , వనపర్తి పెబ్బేరు రోడ్ 9కి.మీ ప్రారంభించాలి పాలిటెక్నిక్,నూతన భవన నిర్మాణం హాస్టల్స్,ప్యాలెస్ ఆధునీకరణ చిట్యాల, పీర్లగుట్ట డబల్ బెడ్ రూమ్స్ దగ్గర కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు, ఎస్.టి సబ్ ప్లాన్ రోడ్స్ పూర్తి చేయాలని విద్యార్థి చేశారు, అసంపూర్తిగా ఉన్న రోడ్ విస్తరణ పాలిటెక్నిక్ నుండి రామాలయం వరకు చేపట్టాలని అదేవిధంగా ఎస్.డి.ఎఫ్ నిధులలో 5కోట్లు మాత్రమే ఖర్చు జరిగింది మిగతా 15కోట్లు నిధులు పనుల కోసం ప్రారంభించా లని పెబ్బేరు స్టేడియం పనులు ప్రారంభించాలని టౌన్ హాల్ మిగతా పనులు పూర్తిచేసి



ప్రారంభించాలి. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వెసైడ్ మార్కెట్ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని కోరారు, అదేవిధంగా 33/11%కె.వి మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలి. డ్రైనేజీలు,పోల్స్ పెబ్బేరు పట్టణంలో మార్చాలి. రోడ్లవిస్తరణలో ఇళ్ళు కోల్పోయిన వారికి ప్లాట్లు కేటాయించాలి. పెబ్బేరు నందు డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలి.అమృత్ సంబంధిత పనులు ప్రారంభించాలని పై అభివృద్ధి పనులు గూర్చి వివరించారు. ప్రజాప్రతినిధులు తమ సమస్యలన్నీ కలెక్టర్ గారి దృష్టికి తీసుకువచ్చారు.సావధానంగా విన్న కలెక్టర్ గతములో ప్రారంభం అయిన పనుల పట్ల పూర్తి అవగాహన ఉన్నందున పెండింగ్ పనుల ప్రారంభానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాజీ మున్సిపల్ ఛైర్మెన్ గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్, జడ్పిటిసి లు పద్మ వెంకటేష్ ,రఘుపత్తిరెడ్డి ఎంపీపీలు శ్రీధర్ రెడ్డి,సేనాపతి,మున్సిపల్ చైర్మన్ ఎద్దుల.కరుణశ్రీ,వైస్ చైర్మన్ కర్రేస్వామి,మాజీ మార్కెట్ చైర్మన్లు పి.రమేష్ గౌడ్,లక్మారెడ్డి,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ



ఏటూరునాగారం(తాడ్వాయి)(**గౌతమ్ న్యూస్**): ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులను గడువులోపు పూర్తి చేయాలని అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని అన్నారు. సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ తాడ్వాయి మండలం ఇందిరానగర్ , కామారం పీటీ, రెడ్డిగూడెం గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్య సంవత్సరంలో తరగతులు పున ప్రారంభం అయ్యే లోపు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను పూర్తి చేయాలని సంబంధిత గుత్తేదారులు ఆదేశించారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నా పాఠశాలలలో బడి బాట కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని విద్య శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని , మండల ప్రత్యేక అధికారి అలెం అప్పయ్య , సమగ్ర శిక్షణ అభియాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సిఎంఆర్ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్ జి.**



ఏటూరునాగారం (ములుగు)(**గౌతమ్ న్యూస్**): ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: సిఎంఆర్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్రెవెన్యూసి. హెచ్.మహేందర్ జి , సివిల్ సప్లై మేనేజర్ బి.రాంపతి తో కలిసి జిల్లాలోని మిల్లర్ల యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సీఎంఆర్ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలనిమిల్లర్లయజమానులకు సూచించారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని,ధాన్యం కొనుగోలు,ఎగుమతులు దిగుమతులు,సీఎంఆర్ ధాన్యం విషయంలో మిల్లర్లు నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## మిషన్ భగీరథ సర్వే విజయవంతం చేయాలి

## మిషన్ భగీరథ ఎస్-ఈ మల్లేశం



ఏటూరునాగారం(**గౌతమ్ న్యూస్**): ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మిషన్ భగీరథ మొబైల్ అప్లికేషన్ సర్వే విజయవంతం చేయాలని మిషన్ భగీరథ ఎస్ ఈ మల్లేశం అన్నారు. సోమవారం ఏటూరు నాగారం లోని గిరిజన భవన్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు ఏటూరు నాగారం, కన్నాయి గూడెం , మంగపేట , వెంకటాపురం, వాజేడు మండలాల మిషన్ భగీరథ మొబైల్ అప్లికేషన్ సర్వేయర్లకు ఈ సర్వేపై శిక్షణ కార్యక్రమాన్ని మిషన్ భగీరథ ఎస్ ఈ మల్లేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఈ మల్లేశం మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఐదు మండలాల సర్వేలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన గ్రామంలో క్షుణ్ణంగా మిషన్ భగీరథ మొబైల్ అప్లికేషన్ ద్వారా సర్వే పూర్తి చేసి విజయవంతం చేయాలని , గ్రామాలలో నీటి సరఫరా ఏ విధంగా జరుగుతుంది , నల్లా కనెక్షన్లు ఎన్ని గృహాలుకు అందించడం జరిగింది, నల్లాల నిర్వహణ సరిగా లేకపోయినా తదితర వివరాలు మిషన్ భగీరథ మొబైల్ అప్లికేషన్ లో నిష్పక్షపాతంగా నమోదు చేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డి ఈ వెంకట సతీష్, ఐ ఈ సి షర్పున్నిష , డి పి ఎం కిరణ్, ఐదు మండలాల పంచాయతీ కార్యదర్శులు, వివోఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.



## ప్రయివేట్ పాఠశాలలో అధిక ఫీజుల దోపిడిని అరికట్టాలి

**పిడిఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్.**

**అనుమతులు లేకుండా అడ్మిషన్ చేస్తున్న గుర్తింపు లేని పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి.**



బయ్యారం, (**గౌతమ్ న్యూస్**): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ ప్రవేట్ కార్పొరేట్ పాఠశాల కళాశాలలో ఫీజులో దోపిడీని అరికట్టాలని అదే విధంగా ఫీజులో నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని పిడిఎస్యు నాయకులు శ్రీరామ్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ హాజరై మాట్లాడారు...బయ్యారం లో అను మతులు లేకుండా కొన్ని బడా ప్రైవేట్, పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ అడ్మిషన్లు చేయడమే కాకుండా రిజిస్ట్రేషన్ ఫీజులు సైతం భారీ మొత్తంలో వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అదేవిధంగా ఫీజులు హద్దు లేకుండా మితిమీరి పెంచుతున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి జలగలాగా పట్టిపీడిస్తున్నారని, పేద విద్యార్థుల రక్తం తాగుతున్నారని ఆవేదన వ్యక్తం చెందారు. విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల విద్యార్థులకు 25% ఉచితంగా విద్యను అందించాలని అన్నారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల దోపిడి అరికట్టాలని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు కార్తీక్, శ్రీరామ్, మహేందర్, సంతోష్, జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరుపై కేంద్రం చిన్న చూపు !!

## కేంద్ర మంత్రివర్గంలో దక్కని చోటు !!

## డీకే అరుణకు మంత్రి పదవి ఇవ్వాలి!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్**): కేంద్ర మంత్రివర్గంలో వెనుకబడ్డ పాలమూరు జిల్లా పట్ల కేంద్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని మహబూబ్నగర్ ఎంపీ అభ్యర్థిగా గెలుపొందిన పాలమూరు ఆడబిడ్డ డీకే అరుణకు మంత్రివర్గంలో చోటు లభించకపోవడం పట్ల విమర్శలు వస్తున్నాయి, ఏకైక మహిళ బిజెపి నాయకురాలుగా ఈ జిల్లాలో డీకే అరుణ రాజకీయాలను ఢీకొంటుంది ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అనూహ్యంగా పుంజుకున్నది 2019 ఎన్నికల్లో నాలుగు పార్లమెంట్ స్థానాల్లో బిజెపి విజయం సాధించగా 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఏకంగా 8 స్థానాల్లో బిజెపి గెలుపొంది తెలంగాణలో రికార్డు సృష్టించింది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పటినుంచి భారతీయ జనతా పార్టీ కేవలం రెండు మూడు సీట్లకి మాత్రమే పరిమితమై ఉన్నది గత తొమ్మిది సంవత్సరాల టిఆర్ఎస్ పరిపాలనకు స్వస్తి చెప్పి ప్రజలు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చారు, రాష్ట్రంలో ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మొత్తం 17 పార్లమెంటు స్థానాలకు గాను కేవలం ఎనిమిది పార్లమెంటు స్థానాలు మాత్రమే అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గెలుపొందింది మిగతా ఎనిమిది స్థానాలు బిజెపి ఒక స్థానం ఎంఐఎం విజయం సాధించారు, అన్ని రంగాల్లో వెనుకబడ్డ పాలమూరు జిల్లాలో వలస జిల్లాగా ఆకలి జిల్లాగా నిరుద్యోగ సమస్యతో రైతాంగ సమస్యతో ఈ జిల్లా ప్రజలు అష్ట కష్టాలకు గురవుతున్న సందర్భాలు ఉన్నాయి, వలసల లేబర్ జిల్లాగా పేరుగాంచిన పాలమూరు జిల్లాలో ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రెండు పార్లమెంటు స్థానాలకు గాను ఎన్నికలు జరగగా మహబూబ్నగర్ పార్లమెంటు స్థానం నుంచి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి డీకే అరుణ ఎంపి గా ఏకైక మహిళ అభ్యర్థిగా గెలుపొంది రికార్డు సూచించారు, జడ్పిటిసి నుంచి ఆమె రాజకీయ జీవితం ప్రారంభమైంది, ఏకంగా అంచలంచెలుగా ఎదుగుతూ పార్లమెంటు ఢిల్లీ పీఠం ఎక్కడ గర్వకారణం 2001 సంవత్సరంలో వనపర్తి జిల్లాలోని పానుగల్ మండల కేంద్రం నుంచి జెడ్పిటిసిగా గెలుపొందిన డీకే అరుణ ఆ తర్వాత గద్వాల శాసన సభ్యురాలుగా అప్పటి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర మంత్రిగా పనిచేశారు, ముఖ్యమంత్రి సొంత జిల్లా అయినా మహబూబ్ నగర్ నియోజకవర్గంలో ఎంపీ స్థానం కాంగ్రెస్ పార్టీ గెలవలేకపోయింది మహబూబ్నగర్ పార్లమెంటు నియోజకవర్గం లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో అధికార కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గంలో బిజెపి గెలవడం ముఖ్యమంత్రికి సవాల్ గా మారింది మరో పార్లమెంటు స్థానం నాగర్కర్నూల్ నుంచి ఎస్సీ రిజర్వు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు, నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం లోని కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటకశాఖ మంత్రిగా కొనసాగుతున్న జూపల్లి కృష్ణారావు నాగర్ కర్నూల్ పార్లమెంటు స్థానాన్ని గెలిపించుకోవడంలో సక్సెస్ అయ్యారు, ఈ పార్లమెంటులో 7 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి అందులో గద్వాల అల్లంపూర్, టిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు ఉన్నప్పటికీ మిగతా 5చోట్ల కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు, ఏది ఏమైనప్పటికీ పార్లమెంటు ఎన్నికల ఫలితాల తర్వాత రాజకీయాల్లో ఒక్కసారిగా తెలంగాణలో మారిపోయాయి మహబూబ్నగర్ పార్లమెంటు నుంచి మహిళా ఎంపీ అభ్యర్థిగా బిజెపి నుంచి గెలుపొందిన డీకే అరుణకు కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కకపోవడం పట్ల బిజెపి ప్రభుత్వం పాలమూరు జిల్లా ప్రజల పట్ల కనికరం చూపడం లేదని విమర్శలు వస్తున్నాయి, గుమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో రాజకీయాలలో రాటు తేలిన ఏకైక మహిళ రాజకీయ నాయకురాలుగా డీకే అరుణ కు ఎంతో పేరు ఉంది, పాలమూరు జిల్లాలో అతిపెద్ద ప్రాజెక్టు అయినా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని జాతీయ హోదా కల్పించాలని డిమాండ్ ఉన్నప్పటికీ భారతీయ జనతా పార్టీ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావడం తో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా వస్తుందా లేదా అని అనుమానాలు కూడా ఉన్నాయి,కేంద్ర మంత్రివర్గంలో మహిళ కోటలో డీకే అరుణకు మంత్రి పదవి దక్కి అవకాశాలు ఉన్నాయని అందరూ ఊహించినప్పటికీ మొదటి విడత మంత్రివర్గంలో చోటు దక్కలేదు కనీసం రెండో విడత మంత్రివర్గ విస్తరణలో డీకే అరుణకు కేంద్ర మంత్రి పదవి ఇవ్వాలని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించాలని పాలమూరు జిల్లా ప్రజల డిమాండ్ చేస్తున్నారు, ఈ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ రోజు రోజుకు పుంజుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి తెలంగాణ రాష్ట్రంలో బిజెపి నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులకు అవకాశం కల్పించిన ప్రభుత్వం పాలమూరు జిల్లాలోని డీకే అరుణకు కూడా మంత్రివర్గంలో చోటు కల్పించాలని అప్పుడే పాలమూరు జిల్లా పురోగతి సాధిస్తుందని జిల్లాలో భారీ సాగునీటి ప్రాజెక్టులు పెండింగ్ లో ఉన్నాయని అట్టి ప్రాజెక్టులు పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు తాగునీరు అందించే విధంగా బిజెపి ప్రభుత్వం శక్తి వచ్చిన లేకున్న కృషి చేయాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు, ఎన్నడూ లేనివిధంగా వెనుకబడ్డ పాలమూరు జిల్లాలో బిజెపి కమలం జెండా ఎగరవేశారు,కేంద్ర మంత్రివర్గంలో ప్రస్తుతం చోటు లభించిన కిషన్ రెడ్డి బండి సంజయ్ తో పాటు మరో మంత్రి డీకే అరుణకు అవకాశం ఇస్తే పాలమూరు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర మంత్రిగా కొల్లాపూర్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జూపల్లి కృష్ణారావుకు డీకే అరుణ రాజకీయ చెమటలు పట్టించే రోజులు దగ్గరలో ఉన్నాయని విశ్లేషకులు అంటున్నారు, ఇప్పటికే పార్లమెంటు ఎన్నికల ముందు నుంచి సూటిగా ముఖ్యమంత్రి పై సవాల్ విసిరిన డీకే అరుణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రిగా పనిచేస్తున్న జూపల్లి కృష్ణారావు ఈ జిల్లాలో పూర్తిపట్టు కలిగిన మంత్రిగా పేరు పొందినారు, ముఖ్యమంత్రితోపాటు ఈ జిల్లా నుంచి రాష్ట్ర మంత్రిగా కొనసాగుతున్న జూపల్లి కృష్ణారావు డీకే అరుణ మధ్య రాజకీయ యుద్ధం రణరంగం ఇకనుంచి ఉంటుందని పలువురు భావిస్తున్నారు, పాలమూరు ఆడబిడ్డకు కేంద్ర మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని పలు డిమాండ్లు వస్తున్నాయి, ఏమి జరుగుతుందో కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి

# తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేదే లేదు

## దళిత ఎమ్మెల్యే ,ఉద్యమకారుడిని చూసి ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారు



తిరుమలగిరి (**గౌతమ్ న్యూస్**): సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు రోజురోజుకు పెరుగుతున్న ప్రజా ఆదరణ చూసి ఓర్వలేక కొంతమంది కాంగ్రెస్ పార్టీలో ఉండి కోవర్టు గా బిఆర్ఎస్ పార్టీకి పనిచేస్తున్న వ్యక్తులు ఎమ్మెల్యే శాలిగౌరారం మండలం లోని వంగమర్తి, ఇటుకుల పాడు మూసి వాగు నుండి ఇసుక ప్రభుత్వం అనుమతితోనే యాదాద్రి థర్మల్ ప్లాంట్ ఖమ్మం మున్నేరు వాగ్ సేఫ్టీ వాల్ నిర్మాణానికి కావలసిన ఇసుకను తుంగతుర్తి నియోజకవర్గం నుంచి ఇసుక తరలి వెళ్తున్నట్లు స్వయంగా జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన మీడియా ముఖ్యంగా ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడగా వివరణ ఇచ్చారన్నారు. ఎమ్మెల్యే పై దుష్ప్రచారానికి పూనుకున్న వ్యక్తులు వారి విధివిధానాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది. చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎంపీగా గెలవడం ఎమ్మెల్యే ఇష్టం లేదని చెప్పే దద్దమ్మలకు భువనగిరి పార్లమెంటు పరిధిలోని ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలలో తుంగతుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే , మందుల సామేలు నాడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ కంటే అదనంగా 20 వేల మెజార్టీ దాదాపు 70 వేల పైచిలుక మెజార్టీని తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే మందుల సామేలు దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే ఉద్యమకారుడు ,ప్రజా నాయకుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉండే ప్రజా నాయకుడిని పట్టుకుని ఇష్టానుసారంగా మాట్లాడుతున్న వ్యక్తులు ఎమ్మెల్యే గారిని విమర్శిస్తే పెద్ద నాయకులం అవుతాం అనుకోవడం భ్రమ తప్ప వేరేది లేదు. దళిత ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కుట్రకు తరలింపడం తప్ప వేరే ఉద్దేశం లేదనేది ప్రజలకు స్పష్టమైన అవగాహన ఉంది. బిఆర్ఎస్ నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని అంటూ చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. బిఆర్ఎస్ నుంచి వచ్చిన వారికి ఎక్కడ కూడా ప్రాధాన్యత అనేది లేదు అంత కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను అందర్నీ సమన్వయం చేసుకొని ముందుకు వెళు తున్నారు.పాత్ కొత్త తేడా లేకుండా ఎమ్మెల్యే పనిచేస్తున్నారు. తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు ఎక్కడనైనా బిఆర్ఎస్ నుంచి వచ్చిన ప్రధాన బాధ్యతలను ఎమ్మెల్యే అప్పచెప్పిన దాఖలాలు లేవు. అన్ని మండల శాఖ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు అంతా కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులే బాధ్యతలను చేపట్టి అందరిని సమన్వయం చేసుకొని తుంగతుర్తి అభివృద్ధికి ఎమ్మెల్యే నాయకత్వంలో దోహదపడుతున్నారు. పాత కొత్త తేడా లేకుండా అందర్నీ సమన్వయం చేసుకొని తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్న గౌరవ ఎమ్మెల్యే మందుల సామేలు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలపై తీవ్రంగా ఖండిస్తున్నాం. అనుచిత వ్యాఖ్యలు చేసే వారికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారు. నారగోని అంజయ్య బిక్కేరు వాగు నుంచి ఆయన చేసే ఇసుక దందా నిలిపివేయడంతో ఇదంతా తెరపైకి తీసుకువచ్చి రాద్ధాంతం చేయడం తప్ప మరొకటి లేదు ఎమ్మెల్యే విమర్శించడం వల్ల పెద్ద నాయకులం అవుతామని భ్రమలో ఉండి ఎమ్మెల్యే పనిగట్టుకుని అసత్యమైన ఆరోపణలను చేస్తున్నారు ఎమ్మెల్యే బిక్కేరు వాగు నుంచి ఇసుక వెళ్లకుండా గతంలో చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో బిక్కేర్లోకి వేసిన రోడ్డు సైతం తొలగించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు అండగా ఉంటున్న ఎమ్మెల్యే అంజయ్య స్వయ ప్రయోజనాల కోసం అసత్య ఆరోపణలు తప్ప నారగోని అంజయ్య కు ఇసుక దందా చేసే అవకాశం ఇస్తే ఇలాంటి ఆరోపణలు చేసేవాడు కాదు. ఇక్కడ నుండి ఇసుక బందు కావడమే అంజయ్య చేస్తున్న ఆరోపణలు తప్ప మరొకటి కాదని ,తుంగతుర్తి నియోజకవర్గ తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ప్రెస్ ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య

# అట్లాంటా నగరంలో చేతన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడికి అవార్డు

## పుట్టిన గడ్డ మరువకుండా పలువురి పేదవారికి చేయూత

బయ్యారం, (గౌతమ్ న్యూస్ ): అమెరికాలోని అట్లాంటా నగరంలో జరుగుతున్న ప్రతిష్టాత్మకమైన 18వ ఆటా ( అమెరికా తెలుగు అసోసియేషన్ )మహాసభల సందర్భంగా చేతన గ్లోబల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు (ప్రెసిడెంట్) వెనిగళ్ళ రవికుమార్ కు ఆట అవార్డును ఆట ప్రెసిడెంట్ మధు బొమ్మినేని చేతుల మీదుగా అందుకున్నారు. చేతన గ్లోబల్ ఫౌండేషన్ ద్వారా అమెరికా, మరియు






భారతదేశం తో పాటు ఏడు దేశాల్లో స్వచ్ఛంద కార్యక్రమాలు,నిర్వహిస్తున్నారు. విద్య, వైద్యం, మహిళల సాధికారిక, పర్యావరణ, వివిధ కార్యక్రమాలు గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందించారు. ఈ సందర్భంగా వెనిగళ్ళ రవికుమార్ మాట్లాడుతూ ఈ అవార్డును చేతన ఫౌండేషన్ లో అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి వాలంటరీ లకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

### పుట్టిన గడ్డని మరువక పలువురికి చేయూత

అవార్డు గ్రహిత వెనిగళ్ల రవికుమార్ కష్టపడి ఉన్నత శిఖరాలు

బయ్యారం మండలానికి చెందిన,వెనిగళ్ల జగ్గా ప్రసాద్ రావు ,సీతామహ లక్ష్మి దంపతుల కుమారుడు వెనిగళ్ళ రవికుమార్ మండలంలోని గంధం పల్లి ప్రభుత్వ హై స్కూల్ నందు ప్రాథమిక విద్యాభ్యాసం పొంది ఇంటర్ రామచంద్ర కళాశాల కొత్తగూడెం నందు బీటెక్ జేఎంఐటి చిత్రదుర్గ కర్ణాటక రాష్ట్రంలో ఉన్నత విద్యను అభ్యసించి అమెరికా లోని పోట్లాండ్లోని స్థిరపడి అక్కడే వివాహం చేసుకొని వారి భార్య రేణుక అక్కడే ఉన్న పలువురి ఎన్ ఆర్ ఐ ల సహాయంతో ఫండ్ రేజింగు చేసి పుట్టిన గడ్డ కు మన చేతనైన సహాయం చేయాలని సంకల్పంతో భారత్ లోని పేద విద్యార్థులకు చేతన గ్లోబల్ ఫౌండేషన్ ద్వారా వికలాంగులకు ,వృద్ధులకు, ఉన్నత విద్యను అభ్యసించే పేద విద్యార్థులకు సహాయ సహకారాలం అందిస్థూ వారికి తోడ్పాటు అందిస్థున్నారు. చేతన ఫౌండేషన్ స్థాపించి గత దశాబ్దాల కాలంగా దేశ విదేశాలకు ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రభుత్వ ప్రజల మన్ననలను పొందుతున్నట్లు తెలిపారు

## గోమారంలో సందడిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### 2002–2003 బ్యాచ్!!






నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్ ):** శివంపేట మండల కేంద్రంలోని గోమారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002 – బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు గోమారంలోని ఓ వేడుక మందిరంలో పూర్వ విద్యార్థులు కలుసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉస్తావంగా ఆడి పాడారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు జగన్నాథం సార్, రాఘవులు సార్, శివకుమార్ సార్, లక్ష్మీనారాయణ, ఇంద్ర మేడం లను ఘనంగా విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కందికొండ అశోక్, వెంకటేష్, జనార్దన్ రెడ్డి , ఆంజనేయులు, భాస్కర్ ,శ్రీనివాస్, సురేందర్ యాదవ్,కలీం, నాగరాణి, అనిత,జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని కృషి

### పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి ఐదు డయాలసిస్ యూనిట్లు మంజూరి.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం : కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కృషి ఫలించింది, నియోజకవర్గ పరిధిలోని రెండో ప్రధాన పట్టణమైన పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి డయాలసిస్ యూనిట్లు మంజూరి చేయాలని సంబంధిత శాఖ మంత్రికి, శాఖ రాష్ట్ర అధికారులపై వత్తిడి చేసిన ఫలితంగా ఐదు యూనిట్లతోకూడిన డయాలసిస్ కేంద్రాన్ని మంజూరి చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం జిల్లాకేంద్రంలోని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో ఐదు డయాలసిస్ మిషన్స్ మాత్రమే అందుబాటులో ఉండటంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతుండటంతో, గుర్తించిన ఎమ్మెల్యే కూనంనేని గత మర్చి నెలలో లేఖ ద్వారా ప్రతుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ప్రభుత్వం స్పందించి పాల్వంచ ఆస్పత్రికి ఐదు మిషన్లు మంజూరి చేసింది. త్వరలో వీటి ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నారు. ఒక్కో రోగికి ఒక్కసారి డయాలసిస్ నిర్వహిస్తే రూ.30 వేల నుంచి రూ.50వేల వరకు ప్రైవేటు ఆస్పత్రిలో వెచ్చించాల్సిన పరిస్థితిని అధిగమించి ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ సేవలు అందుబాటులోకి రావడంతో నిరుపేదలైన డయాలసిస్ రోగులకు ఊరట లభించినట్లైది. తన విజ్ఞప్తి, లేఖలపై స్పందించి ఐదు మిషన్లు మంజూరు చేయడంపట్ల రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర స్థాయి అధికారులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లా ప్రధాన ఆస్పత్రికి మరో ఐదు యూనిట్లు మంజూరి కోసం ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నట్లు, త్వరలో అదనపు యూనిట్లు మంజూరు అవుతాయని తెలిపారు. పేదవర్గాలకు వైద్య సేవలందిస్తున్న ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసేందుకు ప్రేత్యేక ద్రుష్టి సారించినట్లు కూనంనేని తెలిపారు.

## బస్సు లో భూమి దస్తావేజులు పోగొట్టుకున్న భూక్య ప్రియ


7484/2023
भारतीय गैर न्यायिक
एक सौ रुपये रु. 100 Rs. 100 ONE HUNDRED RUPEES
भारत INDIA
INDIA NON JUDICIAL
తెలంగాణ तेलंगाना TELANGANA
AS 250642
Sl. No. 3596, Date:24-04-2023, Rs.100/-
Sold to : Bhukya Priya d/o Balu R/o Yellandu
For Whom : Self
ALLE BABITHA
Licensed Stamp Vendor

SALE DEED

THIS SALE DEED is made and executed on this 24th day of APRIL, 2023, at YADAGIRIGUTTA, Yadadri Bhongir District, by and between:-

BADAVATH SREENU S/O BADAVATH BHAVSINGH, aged about 34 Years(DOB: 07-07-1989), Occupation: Business, R/o H. No. 6-4/8/A, Near SRSP Canal, Lachiram Thanda, Kuravi Mandal, Mahabubabad District, Telangana State- 506 105.(Aadhaar No. xxxx xxxx 2468)

(Hereinafter called the "VENDOR") of the first part.

IN FAVOUR OF

BHUKYA PRIYA D/O BALU, aged about 30 Years(DOB: 07-04-1993), Occupation: House Hold, R/o H. No. 3-3-70, Batan Fit Basthi, Yellandu, Bhadradri Kothagudem District, Telangana State- 507 123.(Aadhaar No. xxxx xxxx 7490)

(Hereinafter called the "VENDEE") of the Second part.

The terms the VENDOR and THE VENDEE herein used shall wherever the context so admits mean and include their executors, successors, legal representatives, administrators and assignees etc.,

Contd...2.

B.Priya

మానుకోట జిల్లా/ఇల్లందు **(గౌతమ్ న్యూస్ ):** మానుకోట జిల్లా కురవి మండలానికి చెందిన బాదావత్ శీను తండ్రి బాదావత్ బావ సింగ్ 2023 ఏప్రిల్ సంవత్సరంలో భూక్యప్రియ తండ్రి బాలు అనే అమ్మాయికి భూమిని అమ్మారు. భూక్య ప్రియ అనే అమ్మాయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండల నివాసి. భూక్యా ప్రియ బాదావత్ శ్రీను అనే అతని దగ్గర నుంచి యాదగిరి భువనగిరి జిల్లా నందులో 100 గజాల ప్లాట్ కొనుగోలు చేసింది. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అయి తన సొంత గ్రామానికి వెళ్లే తరుణంలో మహబూబాబాద్ నుండి ఇల్లందు బస్సు ప్రయాణంలో తన దస్తావేజులు ఎవరో దొంగలించడం జరిగింది. ఈ దస్తావేజులు ఎలా మళ్లీ తిరిగి తీసుకోవాలో అర్థం కాని స్థితిలో బాధితురాలు మీడియా వారిని సంప్రదించింది. తన సొంత జిల్లా భద్రాద్రి కొత్తగూడెం కావడంతో రిజిస్ట్రేషన్ భువనగిరి జిల్లా నందు జరిగింది. ఎవరికైనా మా దస్తావేజులు దొరికిన యెడల మా దస్తావేజులు ఈ నెంబర్ 73374 25928 కి ఫోన్ చేసి మాకు తిరిగి ఇవ్వగలరని బాధితులు వేడుకుంటున్నారు.

## 5 సంవత్సరాలు అవమానాలు ఎదుర్కొని మండలాన్ని అభివృద్ధి చేశా

### ఎంపీపీ మనోజ్ రెడ్డి.

### సర్వసభ్య సమావేశమా..సన్మాన కార్యక్రమమా?

### ఎలా నిర్వహించాలో అధికారులకు తెలియదా?



కొండాపూర్ **(గౌతమ్ న్యూస్ ):** మండల కేంద్రం లో సోమవారం రోజు సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు,అధికారులు హాజరై ప్రజా సమస్యలపై చర్చించాల్సి




ఉండగా కొంత సమయం సమావేశానికి ఏర్పాటు చేసి అనంతరం జులై 3 తో ఎంపీటీసీల పదవీ కాలం ముగుస్తుందని సర్వసభ్య సమావేశం తో పాటు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు అవమానాలు ఎదుర్కొని మండలంలో అనేక అభివృద్ధి పనులతో పాటు మండలానికి గ్రామాలకు జిల్లా స్థాయి అవార్డులు తీసుకురావడం జరిగిందన్నారు. కరోనా కష్టకాలంలో మండల ప్రజలు ఎంతో ఇబ్బందితో ఉన్న సమయంలో మండల ప్రభుత్వ ఆసుపత్రికి తన సొంత డబ్బుతో అభివృద్ధి కొరకు ఖర్చు చేయడం జరిగిందన్నారు.తనకు సహకరించి తనతో ఉన్నవారందరికీఅలాగే మండల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా మాజీ సర్పంచులు, సామాన్య ప్రజలు,గ్రామల పంచాయతీ కార్యదర్శులు కూడా సమావేశంలో హాజరు కావడం గమనార్హం. నిబంధనల ప్రకారం సర్వసభ్య సమావేశాన్ని అధికారులు నిర్వహించకుండా,ప్రజల సమస్యలపై చర్చించకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరించారని హాజరుకాని ఎంపిటిసిలు అసహనం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతిలక్ష్మి డిప్యూటీ తాసిల్దార్ మర్రి ప్రదీప్, మండల విద్యాధికారి బీమ్ సింగ్, ఎంపీటీసీలతో పాటు వివిధ గ్రామాల కార్యదర్శులు.సొసైటీ చైర్మన్లు.మాజీ సర్పంచులు.సామాన్య పౌరులు కూడా పాల్గొన్నారు.

# నులి పురుగులను నిర్మూలిద్దాం. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుదాం. అడిషనల్ కలెక్టర్ శ్రీజ




ఏటూరునాగారం(ములుగు)**(గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం ను పురస్కరించుకొని ఈరోజు ములుగు జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ఆదేశంతో జిల్లా టాస్క్ ఫోర్స్ మీటింగ్ నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా అధికారులు జిల్లా రెవెన్యూ ఆఫీసర్, జిల్లా పంచాయతీ ఆఫీసర్, జిల్లా విద్యాధికారి, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి, జిల్లా స్పోర్ట్స్ అధికారి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు మరియు ఇతరులు పాల్గొన్నారు. ఈనెల 20వ తారీఖున చేపట్టనున్న జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమము పై అడిషనల్ కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ పిల్లలలో నులిపురుగుల సంక్రమణ ప్రభావం వలన రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి లేకపోవుట, బలహీనత మరియుఆందోళన ,కడుపునొప్పి వికారము మరియు విరేచనాలు, బరువు తగ్గడం లాంటి దుష్ప్రభావాలు కనిపిస్తాయని తెలిపారు. కాబట్టి విద్యార్థి విద్యార్థినుల పిల్లలకు మరియు బడి బయట ఉన్న పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు విధిగా ఇప్పించాలని, ఈ నులి పురుగుల బారి నుండి పిల్లలను కాపాడాలని, దాని కొరకు లైన్ డిపార్ట్మెంట్ కు చెందిన ప్రతి ఒక అధికారి కృషి చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య నులిపురుగుల సంక్రమణ గురించి మాట్లాడుతూ, నులిపురుగులలో ఎలిక పాములు, నులిపురుగులు, కొంకి పురుగులు మూడు రకాల క్రిములు ఉంటాయని, ఇవి పిల్లలు ఆరు బయట వట్టికాళ్లాతో ఆడుకున్నప్పుడు, చేతులు కడుక్కోకుండా ఆహారం భుజించినప్పుడు, బహిరంగ ప్రదేశంలో మలవిసర్జన చేయుట వలన, అపరిశుభ్ర పరిసరాల వలన ఇవి సంక్రమిస్తాయని, దీనివలన పిల్లలు ఏకాగ్రత కోల్పోతారని, పని సామర్థ్యం తగ్గిపోతుందని తెలిపారు. పిల్లల్లో కడుపునొప్పి ఇలాంటి సమస్యలు ఏర్పడతాయని తెలిపారు, నులిపురుగుల సంక్రమణ వ్యాప్తిని నియంత్రించడానికి ఎప్పటికప్పుడు గోర్లను శుభ్రంగా చిన్నవిగా ఉంచుకోవాలని కత్తిరించుకోవాలని, ఎల్లప్పుడూ పరిశుభ్రమైన నీటిని త్రాగాలని ఆహారంపై మూతలు ఉంచాలని, పండ్లను మరియు కాయగూరలను శుభ్రమైన నీటితో కడగాలని, మన చుట్టూ ఉన్న పాఠశాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఆరు బయటకు వెళ్ళినప్పుడు కాళ్లకు పాదరక్షలు ధరించాలని, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయకుండా మరుగుదొడ్డినిఉపయోగించుకోవాలని,భోజనం చేసే ముందు మరియు మరుగుదొడ్డిని ఉపయోగించిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుకోవాలని తెలియజేశారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కొరకు ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రైవేటు ఉపాధ్యాయులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు అందరూ తమ వంతుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని, నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, వారి



ఆరోగ్యాన్ని సంరక్షించుట మనందరి కర్తవ్యం అని, ఆరోగ్యకరమైన భావి భారత సమాజాన్ని అందించాలంటే, నిర్మించాలంటే, పిల్లలలోని నులిపురుగులను నిర్మూలించాల్సిన అవసరం ఉందని కోరారు. అనంతరము ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రణధీర్ మాట్లాడుతూ ఆల్బెండజోల్ 400 మిల్లి గ్రాముల మాత్ర ఒకటి నుండి రెండు సంవత్సరంల వయసు గల పిల్లలకు సగం మాత్ర రెండు చెంచాల మధ్య సగం మాత్రమే పొడిచేసి నీరు కలిపి తాగేయాలని,రెండు నుండి మూడు సంవత్సరంల వయసు గల పిల్లలకు పూర్తి మాత్ర ఆల్బెండజోల్ రెండు చెంచాల మధ్య మాత్రను పొడిచేసి కొద్దిగా నీరు కలిపి తాగించాలని 3 నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రను పిల్లలకు మ్రింగించాలని త్రాగు నీరు అందుబాటులో ఉండేటట్లు చూసుకోవాలని , మాత్రను చెంచా సహాయంతో పిల్లలకు ఇవ్వాలని , మాత్రను వారి తల్లిదండ్రులకు ఇచ్చి ఇంటికి పంపొద్దు అని, మన ముందే మాత్రను మింగే విధంగా వారిని చూడాలని తెలిపారు. ఇది 20వ తారీఖున జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు మరియు అంగన్వాడీ సెంటర్లలో, ప్రైవేటు పాఠశాలల్లో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, తల్లిదండ్రులు వారి పిల్లలకు విధిగా ఈ మాత్రలు మింగే విధంగా చూడాలని కోరారు. జిల్లాలో 611 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని, ఒకటి నుండి ఐదు సంవత్సరంల పిల్లలు 13349 మంది ఉన్నారని మొత్తము పిల్లలు ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు వారు 73,544 మంది ఉన్నారని, వీరందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేసేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని, వాటిని వితరణ చేయడం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కూడా జరిగిందని తెలిపారు. అనంతరము జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో జిల్లాలోని వైద్యాధికారులకు, లకు, ఆర్బీఎస్కె మెడికల్ ఆఫీసర్లకు, సూపర్వైజర్ సిబ్బందికి నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం పై ఓరియంటేషన్ శిక్షణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, జిల్లాలో వైద్యాధికారులందరూ తమ తమ మండలాలలో మండల టాస్కోర్స్ మీటింగు ఏర్పాటు చేసుకోవాలని, ఆ యొక్క మీటింగ్ లో లైన్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన అంగన్వాడీ సూపర్వైజర్స్, అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని వైద్య సిబ్బందికి అందరికి నులిపురుగుల నియంత్రణ గురించి తెలియజేయాలని, నూటికి నూరు శాతం అర్హత కలిగిన పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఇప్పించాలని ఆదేశించారు. నులిపురుగుల నిర్మూలన మాత్ర పిల్లలకు మరియు పెద్దలకు కూడా సురక్షితమైనదని, ఈ మాత్ర పిల్లలకు పాఠశాలలో మాత్రమే ఇవ్వాలని, జబ్బుతో ఉన్నా లేదా ఏదైనా ఇతర మందులు వాడుతున్న పిల్లలకు ఈ నులిపురుగుల నిర్మూలన మాత్ర ఇవ్వకూడదు అని, పిల్లలు మాత్రను బాగా నమిలి మింగాలని మరియు శుభ్రమైన త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, మాత్ర వేసుకున్న తర్వాత వికారం స్వల్ప కడుపునొప్పి వాంతులు విరేచనాలు మరియు అలసట అనేవి కొంతమంది పిల్లలలో ప్రత్యేకంగా ఎక్కువ నులుపురుగుల సంక్రమణ ఉన్నవారిలో కలుగవచ్చని, దాని గురించి కంగారు పడకూడదని, ఏవైనా అలాంటి లక్షణాలు ఉంటే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రణధీర్ మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్రలు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించడం జరిగిందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ మాత్రలు ఇప్పించాలని,ఏ ఒక్కరు కూడా ఆల్బెండజోల్ తీసుకోకుండా ఉండకూడదని, పిల్లలలోని ఆరోగ్యాన్ని కాపాడుటలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని,వైద్య సిబ్బందికి మరియు ఆశా కార్యకర్తలను కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ లు డాక్టర్ శ్రీకాంత్,డాక్టర్ పవన్ రియు జిల్లాలోని వైద్యాధికారులు, డాక్టర్స్, ఆర్ బి ఎస్ కే డాక్టర్లు, ఎం సి హెచ్ డాక్టర్స్, సూపర్వైజర్ వైద్య సిబ్బంది , జిల్లాలోని కార్యాలయ సిబ్బంది డెమో తిరుపతయ్య, మానిటరింగ్ సూపర్వైజర్ సంపత్, సి హెచ్ ఓ సంపత్ రావు,దుర్గారావు,భాస్కర్ ,డీపీఎంఓ సాంబయ్య మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ పాలన కై యువత ముందుకు రావాలి

బయ్యారం**(గౌతమ్ న్యూస్ ):** అసెంబ్లీ ఎన్నికలు అయిపోయాయి. ఎంపీ ఎన్నికలు ముగిశాయి. ఇక మిగిలింది పంచాయతీ ఎన్నికలొక్కటే. దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలే అనే నినాదం బలంగా వినిపించే రోజులు ముందు ముందు రానున్నాయి. దేశానికి ఇవి పట్టుకొమ్మలుగా ఉన్నా.. ఎందుకో అభివృద్ధిలో మాత్రం ఆమడదూరంలో ఉన్నాయి. గ్రామాల్లో ప్రజాప్రతినిధుల వైఫల్యం కారణమో.. లేక ప్రభుత్వాల అనైతిక చర్యలవల్లనో కానీ.. గ్రామాలు అభివృద్ధిలో దూసుకుపోవడం లేదు. అందుకే.. రాబోయే ఈ పంచాయతీ ఎన్నికల్లో విద్యావంతులు, మేధావులే ప్రజాప్రతినిధులు కావాలి. యువకులు నడుం బిగించాలి. చెయి చెయి కలిపి ముందుకు కదలాలి. కన్న తల్లి రుణం తీర్చుకునేందుకు, పుట్టిన గడ్డ రూపు రేఖలు మార్చేందుకు ముందడుగు వేయాలి. ఒక్కరు కాదు ఇద్దరు కాదు.. ప్రతి గ్రామ గ్రామాన అవకాశాలు దొరికితే రాజకీయ పార్టీ.. దొరక్కపోతే... స్వతంత్ర్యంగానే బరిలో నిలవాలి. ప్రత్యర్థులతో బరి గీసి కొట్లాడి పంచాయతీ పీఠంపై యువజన జెండా ఎగరవేయాలి. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు, లోక్సభ ఎన్నికలు ముగిసాయి. ఇక మిగిలింది స్థానిక సంస్థల ఎన్నికలే. వచ్చే ఆగస్టు లేదా సెప్టెంబర్ మాసంలోనే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. లోక్సభ ఎన్నికల ఫలితాలు రావడమే తరువాయి... పంచాయతీ. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉన్నాయనుకున్న తరుణంలో పంచాయితీ ఎన్నికల్లో కొంత జాప్యం ఉందన్న వార్తలు వినిపిస్తున్నాయి. అక్టోబర్ నాటికి ఈ తతంగం మొత్తం పూర్తికానుంది. రాష్ట్రంలో 12వేల 814 గ్రామ పంచాయతీలు ఉండగా, 88వేల 682 వార్డులు ఉన్నాయి. 620 జెడ్పీటీసీ స్థానాలు, 6వేల 473 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి.




ఆయా పార్టీల సర్పంచ్లు గెలిచినా.... అవినీతి అక్రమాల బాట పట్టడంతో అభివృద్ధి అనేది సాధ్యం కావడం లేదు. స్వలాభాలు చూసుకోవడం వల్ల గ్రామ ప్రయోజనాలు మరిచిపోయి స్వార్థంతో




ఇప్పటికే గ్రామాల్లో సర్పంచ్ పదవీకాలం. ముగియగా ఎంపీటీసీ, జెడ్పీటీసీల పదవీకాలం జులై 3తో ముగియనుంది. గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పరిపాలన కొనసాగుతుంది. దీంతో పంచాయతీ సంస్థలకు ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించనుంది.

### బరిలో నిలవాలి...

తెలంగాణలోని 12.814 గ్రామ పంచాయతీల్లో... 88,682 వార్డు స్థానాలకు, అటు జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల కు యువజనులే పోటీ చేయాలి. విద్యావంతులైన యువకులు గ్రామాలకు ప్రజాప్రతినిధులుగా మారితే గ్రామాల రూపురేఖలు మారుతాయి. ఎందుకంటే.. సాధారణంగా పార్టీల నుంచి గెలుపొందిన ప్రజాప్రతినిధులు అభివృద్ధిపై అశ్రద్ధ చూపుతున్నారు.. గ్రామాలకు వచ్చిన నిధులను పక్కదారి పట్టిస్తూ జేబుల్లో వేసుకున్న ఘటనలు అనేకం చూసాం చేసిన పనులకు బిల్లులు రాక సర్పంచ్ లే ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు చూసాం. ఒకవేళ అన్ని కలిసి ముందుకువెళ్తున్నారు.. కేంద్ర ప్రభుత్వ పథకాలు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, ఆర్థిక సంఘం నిధులు లాంటివాటిపై అవగాహన లేమి కారణంగా కూడా గ్రామాలు వెనుకబడిపోతున్నాయి. కొన్ని సందర్భాల్లో పంచాయతీలో పుష్కలంగా నిధులు ఉన్నా వాటిని వినియోగించడంలో కొందరు ప్రజాప్రతినిధులు విఫలమువుతున్నారు. అందుకు ఉదాహరణగా.. కొత్త గ్రామ పంచాయతీ భవనాలే. అనేక గ్రామాల్లో పంచాయతీ భవనాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా వాటిని నిర్మించుకోవడంలో విఫలం అయ్యారు. దీనికారణంగా అనేక గ్రామాల్లో పంచాయతీ భవనాలే లేని పరిస్థితి నెలకొని అద్దె భవనాల్లో పాలన కొనసాగించాల్సిన పరిస్తితి. ఆఖరికి గ్రామ సభలను కూడా మొక్కుబడిగా నిర్వహిస్తూ కనీసం కోరం లేకున్నా చేతులు దులిపేసుకుంటూ మమ అనిపిస్తున్నారు. నేతల తీరుతో గ్రామాల్లో ప్రజలు గ్రామ సభలకు హాజరయ్యేందుకు ఆసక్తి చూపని పరిస్థితి కొనసాగుతున్నది. ఇలాంటి ప్రజాప్రతి నిధులకు ప్రత్యామ్నాయంగా విద్యావంతులు ముందుకు కదలాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గ్రామాల రూపు రేఖలు మార్చేందుకు,ప్రభుత్వాల నుంచి నిధులు రాబట్టుకునేందుకు యువజనులు ముందుడుగు వేయాల్సిన అవసరం ఉంది.

### రాజకీయాలను మార్చాలి...

ఎమ్మెల్యే, ఎంపీలను కలిసి గ్రామ అభివృద్ధికి కావాల్సిన నిధులపై, చేపట్టాల్సిన పనులపై వినతిపత్రాలు ఇచ్చి నిధులు రాబట్టుకునే కార్యక్రమాలపై యువజనులకు అవగాహన ఉంటుంది. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై చర్చా వేదికలు పెట్టి పరిష్కరించుకోవాలి. అభివృద్ధి నివేదికలు రూపొందిం చుకోవాలి. గ్రామ సభల ఆవశ్యకతను గ్రామ పౌరులకు తెలియజెప్పే ప్రజాప్రతినిధి కావాలి ప్రభుత్వ పథకాలపై గ్రామప్రజలకు అవగాహనపరిచే నేతలు కావాలి. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకునే సత్తా కలిగిన యువజన ప్రజాప్రతినిధులు గ్రామాలకు అవసరం. అందుకే... ప్రతి గ్రామంలో యువజనులు కంకణబద్ధులై రాజకీయ క్షేత్రం లోకి దిగాల్సిన అవసరం ఉంది. ఉద్యోగం, ఉపాధి కాకుండా... రాజకీయం అనే క్షేత్రంలోకి దిగి భ్రష్టుపట్టిన ఈ రొచ్చును యుజనులే సరిదిద్దాల్సిన అవసరం ఉంది.

### వికసిత్ భారత్ కోసం..

చదువుకున్నవాళ్లంతా డాక్టర్లు, ఇంజనీర్లు, ఉద్యోగస్తులు. కావడమే ముఖ్యం కాదు. విద్యావంతులు రాజకీయంలో రావడం కూడా ఒక లక్ష్యంగా పెట్టుకోవాలి. యువజనుల్లో న్యాయకత్వ లక్షణాలు పెంపొందించుకునేందుకు, పురిటిగడ్డ రూపురేఖలు మార్చేందుకు. గ్రామంలో మనమే నాయకుడి గా ఎదిగేందుకు.. వచ్చే పంచాయతీ ఎన్నికలే సదావకాశం.. 'యువతరం తలఎత్తితే ఈ దేశమే మారిపోదా..

ఈ చీకటే మాసిపోదా' అన్న వందేమాతరం రవీంద్రుని మాటలను నిజం చేసేందుకు, ఓ గంగదేవిపల్లిగా మన మన గ్రామాలను రూపు దిద్దుకునేందుకు, దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలే అన్ననినా దాన్ని నిజం చేసేందుకు, వికసిత భారత్లో మన గ్రామాలు భాగస్వామ్యం అయ్యేందుకు యువత నామినేషన్లు వేయాలి. ప్రజాప్రతినిధులుగా మారాలి, సర్పంచ్, ఎంపీటీ, జెడ్పీటీసీ పీఠాలను యువశక్తి అధిరోహించాల్సిన అవసరం ఉంది.

## సింగరేణిలో ఈపీ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చి ఇంటర్వ్యూలు నిర్వహించాలని జిఎం కు వినతి పత్రం అందజేసిన

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ నాయకులు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(**గౌతమ్ న్యూస్** ): కొత్తగూడెం: సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, (ఏఐటీయూసీ) గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో జిఎం శాలెం రాజు కి మెమోరడం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఈపి ఆపరేటర్స్ పోస్టులు ఈ నెల 18న ఇంటర్వ్యూ లు వున్నవి ఈ యొక్క ఇంటర్వ్యూ లకు హాజరయ్యే కార్మికులకు వారం రోజులు శిక్షణ ఇచ్చి ఇంటర్వ్యూ లు పెట్టగలరని జనరల్ మేనేజర్ సాలెం రాజు ని కోరడం జరిగింది. వారు శానుకూలంగా స్పందించినారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ, గుర్తింపు సంఘం నాయకులు సెంట్రల్ సెక్రెటరీ గనిగల వీరాస్వామి, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ కె.రాములు, జాయింట్ సెక్రటరీ గట్టయ్య, ఆర్గనైజర్ ఎస్. శ్రీనివాస్, పీవీకే పిట్ సెక్రటరీ హ్యూమయున్ , మండల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వీపనగండ్ల,పాన్ గల్, చిన్నంబావి అభివృద్ధి పై సమీక్ష

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్** ): వనపర్తి జిల్లా కేంద్రంలో రేపు అనగా మంగళవారం వీపనగండ్ల, పాన్ గల్, చిన్నంబావి మండలాలలోని అన్ని గ్రామాల మరియు ప్రజల యొక్క సమస్యలు రెవెన్యూ,విద్యుత్,హెల్త్,విద్య,పంచాయితీ రాజ్,హోమ్ ఇతర తదితర శాఖల ఉన్నత అధికారుల సమక్షంలో రాష్ట్ర ఎక్సైజ్ పర్యటకశాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు, కావున సమస్యలు ఉన్న మూడు మండలాల్లోని ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు వారి యొక్క సమస్యలపై మంత్రి దృష్టికి దరఖాస్తు రూపంలో మీ యొక్క సమస్యలను తెలియజేస్తే ఉన్నత అధికారులతో మాట్లాడి ఆ సమస్యల యొక్క పరిష్కారానికి మంత్రిగారు కృషి చేస్తారని జూపల్లి కార్యాలయ వర్గం పేర్కొన్నది,

## 25 వ వార్డులో పర్యటించిన సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి



మానుకోట జిల్లా ప్రతినిధి (**గౌతమ్ న్యూస్** ): మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డు ధర్మన్న కాలనీలో పర్యటించి వివిధ సమస్యలను పరిశీలించిన సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి. ఈ సందర్భంగా ధర్మన్న కాలనీలో మిషన్ భగీరథ పైప్ లైన్ మరియు రోడ్డు మధ్యలో కట్టిన సీసీ డ్రైన్ కల్వర్టు వల్ల వర్షపు నీరు ఇండ్లలోకి వస్తుందని అదేవిధంగా పారిశుద్ధ పనులు చేపట్టాలని ఈ సమస్యలన్నీ వెంటనే మున్సిపల్ అధికారులకు మున్సిపాలిటీకి వెళ్లి తెలియజేసిన సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి. వార్డులు పర్యటించిన వారు పెరుగు కుమార్, మంద శంకర్, కేదాసు రమేష్, సురేష్, గంగ, వినీత, సుభద్ర, మహేశ్వరి, తదితరులు ఉన్నారు.

## కురుమ గొర్ల కాపరుల సమస్యల గురించి వినతిపత్రం అందించిన

కురుమ సహాయ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు చిర్రా అశోక్

మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్)



మానుకోట జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు గొల్ల కురుమల సమస్యలపై అధికారులను కలిసిన కురుమ సహాయ సేవా సంఘంజిల్లా నాయకులు. కురుమ సహాయ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు చిర్రా అశోక్ మాట్లాడుతూ గత సంవత్సరం టి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో మొదటి విడత గొర్ల పంపిణి, రెండవ విడత గొర్ల పంపిణి కార్యక్రమం చేపట్టడం జరిగింది. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి కురును గొర్ల కాపరులు రెండవ విడత గొర్ల కోసం డి.డి.లు కట్టడం జరిగింది. ఒక డి.డి.కి రూ.43,750/-లు కట్టడం జరిగింది, కాని గత ప్రభుత్వం ఇవ్వలేదు, ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం కూడా మా గొర్ల కాపరుల కష్టసుఖాలను తెలుసుకొని నగదు బదిలి ఇవ్వాలని మేము డిమాండ్ చేయడం జరిగింది, అయినా కూడా ప్రభుత్వానికి ఎటువంటి చిత్తశుద్ధి లేదు కాబట్టి మా కురుమ గొర్ల కాపరులు తెచ్చినటువంటి అప్పులకు మిత్తి కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు. కావున దయచేసి మా యొక్క సమస్యలను అర్ధం చేసుకొని మేము కట్టినటువంటి డి.డి.లకు కట్టినటువంటి డబ్బులను తిరిగి ఇవ్వవలసినదిగా కోరుతున్నాము. అదేవిధముగా ప్రతి గ్రామంలో కూడా గొర్లను మేపడానికి చాలా ఇబ్బందులు పడుతున్నటువంటి పరిస్థితి ప్రతి గ్రామానికి సంబంధించిన అటవీ భూమి గొర్లను మేపుకోవడానికి 5 ఎకరముల భూమి కేటాయించవలసినదిగా కోరుకుంటూ, మా యొక్క డి.డి. డబ్బులు త్వరగా ఇవ్వకుంటే మేము ధర్నాలు చేయడానికి సిద్ధంగా ఉన్నాము అని ప్రభుత్వని హెచ్చరించారు.

## జనం మెచ్చిన నాయకుడు తక్కలపల్లి రవీందర్ అన్న జన్మదిన శుభాకాంక్షలు



నర్సంపేట ((**గౌతమ్ న్యూస్** ): నర్సంపేట నియోజకవర్గం లో పోరాడే యువనేత నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ట్రైబల్ జర్నలిస్టు అసోసియేషన్ వారు నర్సంపేట నియోజకవర్గ నిత్యం ప్రజల సేవలను అందిస్తూ ప్రజల ఆశీస్సులు పొందిన రవీందర్ అన్న ఈ సందర్భంగా జన్మదిన వేడుకలో పాల్గొన్న నర్సంపేట గౌతమ్ న్యూస్ ఆర్సి ఇన్చార్జి బానోతు వెంకట్. నాయక్ కిషన్ నాయక్ అనిల్ నాయక్ అమ్రూ నాయక్ జీవన్ నాయక్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు




# ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి బడిబాట

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి



కొండాపూర్(**గౌతమ్ న్యూస్** ): బడిబాటలో హాస్టల్ గడ్డ ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాల, ఇస్మాయిల్ ఖాన్ పేట ఉన్నత పాఠశాల తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు విద్యా అధికారులను ఆదేశించారు . ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని , బడిబాట కార్యక్రమం విజయవంతం కోసం ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ,చిత్తశుద్ధితో పనిచేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.సంగారెడ్డి మండలంలోని హాస్టల్ గడ్డ ప్రాథమిక పాఠశాల, ఉర్దూ ప్రాథమిక పాఠశాలను, చింతలపల్లి ప్రాథమిక పాఠశాలను, ఇస్మాయిల్ ఖాన్ పెట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఇస్మాయిల్ ఖాన్ పెట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిల్లలకు మెరుగైన విద్య అందించాలని ఉద్దేశంతో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమాలు చేపట్టి ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. పిల్లలకు అందించేది అన్నిటికంటే ముఖ్యమైనది చదువేనని అన్నారు .తల్లులకే పిల్లల చదువుపై మక్కువ ఎక్కువ గా ఉంటుందని అన్నారు . ఇంతకు ముందు ఇదే పాఠశాలల్లో చదివిన పిల్లల తల్లిదండ్రులను కలిసి , టీచర్స్ , కమిటీ సభ్యులు కలిసి ఇంటింటికి తిరిగి బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించేవిధంగా వారికి అవగాహన కల్పించాలని అన్నారు .ప్రభుత్వపాఠశాలలు ప్రయివేటుకు ధీటుగా మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని , ఈ పనులన్నీ అమ్మఆదర్శపాఠశాలల కమిటీ సభ్యలకే బాధ్యత అప్పగించడం జరిగిందని అన్నారు . ప్రభుత్వపాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులద్వారా నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని అన్నారు . ప్రయివేటు విద్యాసంస్థల కు పంపే పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వపాఠశాల ల్లో చేర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపాలని ,పిల్లలు బడికి ఎక్కువ రోజులు సెలవు పెడితే చదువుపై శ్రద్ధ తగ్గుతుందని , పిల్లలకు అన్నిటికంటే ముఖ్యమైనది చదువేనని అన్నారు . మధ్యాహ్న పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందిస్తున్నారలేదా , ఉపాధ్యాయులు సమయ పాలన పాటిస్తున్నారలేదా పరిశీలించే బాధ్యత అమ్మఆదర్శ పాఠశాల కమిటీ సభ్యుల దేనని అన్నారు . బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు ఒకటవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలలో 791 మంది విద్యార్థులు, రెండవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు 12వరకు ప్రభుత్వ పాఠశాలలో 585 మంది విద్యార్థులు, ప్రైవేటు పాఠశాలల్లో 45 మంది విద్యార్థులు ప్రవేశం పొందినట్లు విద్యాధికారులు , కలెక్టర్ కు తెలిపారు.ఈ కార్యక్రమంలో %శ్రీ% జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు , డి ఆర్ డి ఓ పి డి జ్యోతి , టి ఎస్ ఈ డబ్ల్యు ఐ డి సి డిప్యూటీ ఈ ఈ రాంకుమార్ ,డి పి ఏం జయశ్రీనివాస్ , జెడ్పిటీసీ సునీత, ,ఏం ఈ ఓ వెంకటనర్సింలు , ఏం పి డి ఓ యాదగిరి రెడ్డి ,అమ్మఆదర్శా పాఠశాల కమిటీచెర్మన్ మన్నే అనసూజ, ప్రధానోపాధ్యాయులు సత్తుకొండ తదితరులు పాల్గొన్నారు.

# విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతున్నాడు

గిరిజన ఉద్యోగుల పట్ల జాతి వివక్ష చూపుతున్న అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి ను వెంటనే సస్పెండ్ చేయాలి

గిరిజన జిల్లాలో విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించాలి

ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు చేస్తూ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న ప్రైవేటు పాఠశాలల పర్మిషన్లను వెంటనే రద్దు చేయాలి

బెస్ట్ అవైలబుల్ స్కీమ్ లో పాల్గొన్నని పాఠశాలల పర్మిషన్లను వెంటనే రద్దు చేయాలి

బోడ రమేష్ నాయక్

లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్



మానుకోట జిల్లా ప్రతినిధి(**గౌతమ్ న్యూస్** ): సోమవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో పాల్గొని కలెక్టర్కు వినతి పత్రం అందజేస్తూ బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ గిరిజన జిల్లాలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు విద్యా శాఖలో పనిచేస్తున్న గిరిజన ఉద్యోగుల పట్ల జాతి వివక్ష చూపుతూ గిరిజన ఉద్యోగులను విధుల నుండి తొలగిస్తున్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి అవినీతి అక్రమాలకు పాల్పడుతూ జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ఇచ్చే డబ్బులకు కక్కుర్తి పడి విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతున్నాడు అనుమతి లేని ప్రైవేటు పాఠశాలల పాఠశాలలపై చర్యలు తీసుకోకుండా వారు పడేసే ఎంగిలి మెతుకులకు ఆశపడి తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వండర్ కిడ్స్ అనే పాఠశాల గత మూడు సంవత్సరాల నుండి ఎటువంటి పర్మిషన్ లేకుండా నడిపిస్తున్నారు. అదేవిధంగా బయ్యారం మండలం గంధంపల్లి లోని అక్షర అనే పాఠశాల ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా సరైన స్కూల్ బిల్డింగ్ లేకుండా వాహనాలకు పర్మిషన్లు లేకుండా విద్య అర్హత లేని ఉపాధ్యాయులు పాఠశాలను నడుస్తున్న కూడా వారు పడేస్తున్న డబ్బులకు ఆశపడి దానిపై చర్యలు తీసుకోవడం లేదు ప్రైవేటు పాఠశాలలో విచ్చలవిడిగా వారికి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న కూడా వాటిపై నియంత్రణ చేయడం లేదు. అదే విధంగా ప్రైవేటు పాఠశాలలో పాఠ్యపుస్తకాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అమ్ముకుంటున్న కూడా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు ఇలాంటి చేతగాని జిల్లా విద్యాధికారి ఉండటం వలన మహబూబాబాద్ గిరిజన జిల్లాలో విద్యాభివృద్ధి చెందలేక పోతుంది. కాబట్టి స్థానిక కలెక్టర్ దీనిపై విచారణ జరిపి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న గిరిజనుల పట్ల జాతి వివక్ష చూపుతున్న జిల్లా విద్యాధికారి రామారావును వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. లేనియెడల ఈనెల 20 తారీకున అన్ని విద్యార్థి సంఘాలు కుల సంఘాలను కలుపుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ఎత్తున ధర్నా ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

# నైజీరియాలో ఆహారం కోసం అల్లర్లు



నైజీరియా! ఆఫ్రికాలో అత్యధిక జనాభా కలిగిన దేశం. పశ్చిమ ఆఫ్రికా తీరంలో చమురు సంపన్న దేశం. అలాంటిది తీవ్ర ఆహార కొరత కారణంగా అశాంతితో అల్లాడిపోతోంది. దేశ వాణిజ్య రాజధాని లాగోస్, రాజకీయ రాజధాని అబుజాతో సహా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో దేశవ్యాప్తంగా ఆహారం కోసం ప్రజలు వీధుల్లోకి వస్తున్నారు. గోడౌన్లు, హోల్‌సేల్ సెంటర్లు, సూపర్ మార్కెట్లే కాకుండా ఆహార ధాన్యాలను తరలించే ట్రక్కులను కూడా లూటీ చేస్తున్నారు. మరోవైపు ప్రెసిడెంట్ బోలా అహ్మద్ టినుబు ప్రభుత్వం దీనిని శాంతిభద్రతల సమస్యగా భావించి పోలీసులను, సైన్యాన్ని మోహరించి పరిస్థితిని అదుపు చేయాలని చూస్తోంది. గిడ్డంగులకు ఆహారధాన్యాల లోడ్లు వచ్చినప్పుడు పగలైనా, రాత్రయినా జనం భారీ సంఖ్యలో గుమిగూడసాగారు. ఈ గుంపులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించినా ఎలాంటి ప్రభావం కనిపించడం లేదు. లాఠీ ఛార్జి చేసినా ఫలితం వుడడంలేదు. ఇలా వుండగా జనం రాళ్లు రువ్వి పోలీసులను వెంబడించారన్న ప్రత్యక్ష సాక్షుల మాటలను మీడియా ఉటంకిస్తున్నది. కొన్ని చోట్ల సైన్యం కాల్పులు జరిపినప్పటికీ ఆగ్రహించిన గుంపు చెదరకపోగా ట్రక్కుల్లోని ఆహార ధాన్యాలను స్వాధీనం చేసుకుంటున్నాయి. నైజీరియాలో ఆకలితో నకనక లాడుతున్న వారి ముందు బాష్పవాయువు, లాఠీలు, బుల్లెట్లు ఏవీ పనిచేయడం లేదు. 2023 మొదటి త్రైమాసికంలో, 6.6 కోట్ల మంది ప్రజలు తీవ్రమైన ఆహార కొరతతో ఇబ్బందులు పడ్డారు. 2024 మొదటి త్రైమాసికం నాటికి, ఈ అన్నార్తుల సంఖ్య 10 కోట్ల పైకి చేరుకుంది. అంటే, నైజీరియా మొత్తం జనాభాలో దాదాపు 45 శాతం మంది తీవ్ర ఆహార కొరతలో వున్నారు. ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆహార కార్యక్రమం నివేదిక ప్రకారం, ఆ దేశంలో 1.86 కోట్ల మంది ప్రజలు తీవ్రమైన ఆకలితో ఉన్నారు. మరో 4.37 కోట్ల మంది తీవ్రమైన ఆకలి అంచున ఉన్నారు. కాగా, ఆహార ధాన్యాల ధరలు అంతకంతకు పెరుగుతున్నట్లు నివేదికలు సూచిస్తు న్నాయి. ద్రవ్యోల్బణం రేటు ఈ ఫిబ్రవరిలో 39 శాతం వుండగా ఫిబ్రవరి 2023లో 25 శాతం వుంది. కేవలం ఒక్క సంవత్సరంలోనే 14 శాతం పెరుగుదల వుంది. ఐ.ఎం.ఎఫ్ 1990 ప్రారంభం నుంచి అనుసరించిన నయా ఉదారవాద విధానాలు ఈ పరిస్థితికి దారితీశాయి. నైజీరియాలో 40 శాతానికి పైగా భూమి వ్యవసాయ యోగ్యమైనది. సారవంతమైనది కూడా. జనాభాలో 70 శాతానికి పైగా పని చేసే వయస్సు గల యువత. ఐ.ఎం.ఎఫ్, ప్రపంచ బ్యాంకు నేతృత్వంలోని నయా ఉదారవాద విధానాలను గుడ్డిగా అమలు చేసినందుకు పర్యవసానంగా ఈ దేశం తీవ్రమైన ఆహార కొరత కోరల్లో చిక్కుకుంది. వ్యవసాయోత్పత్తిని, ముఖ్యంగా ఆహారధాన్యాలను పెంచడం ద్వారా ఆహార స్వయంసమృద్ధిని సాధించడానికి బదులుగా అంతర్జాతీయ మార్కెట్ నుండి దిగుమతులపై ఆధారపడటం ప్రస్తుత సంక్షోభానికి కారణం. ఐ.ఎం.ఎఫ్ సలహా మేరకు 2023 మే మాసంలో టినుబు ప్రభుత్వం ఇంధన సబ్సిడీని పూర్తిగా తొలగించి వేసింది. దీంతో దేశీయ ఆహార పదార్థాల ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం పడింది. ఆ తరువాత, నైజీరియన్ కరెన్సీ 'నైరా' విలువ 2023 జూన్‌లో సరళీకృతం చేయబడింది. ఫలితంగా 'నైరా' మారకం విలువ పతనమైంది. దీంతో దిగుమతులపై ఎక్కువ డబ్బు వెచ్చించాల్సి వస్తోంది. టినుబు ప్రభుత్వం దిగుమతులను తగ్గించడమే పరిష్కారంగా భావించింది. అదే దేశాన్ని తీవ్ర ఆహార కొరతలోకి, ఆపై అల్లర్లలోకి నెట్టింది. ఫిబ్రవరి ప్రారంభం నుండి, ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసనలు ప్రారంభించారు. ఫిబ్రవరి 5న, నైజర్ రాష్ట్ర రాజధాని మిన్నాలో మహిళలు ఆహార కొరతను నిరసిస్తూ ప్రధాన రహదారిని అడ్డుకున్నారు. ఈ నిరసనలో ముందు వరుసలో వున్న 25 మంది మహిళలను అరెస్టు చేయడంతో, ఆందోళన ఇతర నగరాలకు కూడా వ్యాపించింది. ఫిబ్రవరి 21న, చేపల ధరల పెరుగుదలను నిరసిస్తూ, నైజర్ స్టేట్ లోని ప్రధాన వాణిజ్య కేంద్రమైన సులేజాలో రద్దీగా ఉండే అబుజా-సులేజా-కదునా రహదారిని ఆగ్రహించిన యువకులు దిగ్బంధించారు. తరువాత ఫిబ్రవరి 27న, వేలాది మంది కార్మికులు, విద్యార్థులు, చిన్న దుకాణాల యజమానులు వీధుల్లోకి రావడం కనిపించింది. ఆకాశాన్నంటుతున్న ఆహార పదార్థాలు, ఇతర వస్తువుల ధరలకు వ్యతిరేకంగా 'నైజీరియన్ లేబర్ కాంగ్రెస్' (ఎన్.ఎల్.సి) దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ప్రకటించినప్పుడు సమ్మె సరైన దిశను తీసుకుంది. నైజీరియాలో తాము సమ్మెకు దిగాల్సిన పరిస్థితి గురించి ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకుడు జో అజైరో మాట్లాడుతూ, "ప్రభుత్వ ఉద్యోగులు కూడా వారి జీతాలతో రోజుకు మూడు పూటలూ తినలేని పరిస్థితి వుంద"న్నాడు. కార్మికులు రోడ్లపై బైఠాయిస్తున్నారు. సంఘటిత కార్మికుల నోళ్లు మూయిస్తే ప్రజలు వీధిన పడకుండా అడ్డుకోగలమని పాలకులు భావిస్తున్నారని ఎన్.ఎల్.సి చైర్‌పర్సన్ యూసుఫ్ అంటున్నాడు. రెండు నెలలకు పైగా గడిచినా ఆందోళన ఇంకా కొనసాగుతోంది. నిరసనలు తెలియచేయడాన్ని నేరపూరితంగా మార్చకుండా చూసేందుకు సంఘటిత కార్మిక ఉద్యమం ముందుకు వచ్చింది.

# విధేయతకు పెద్దపీట!

## మోదీ కేబినెట్‌లో రాష్ట్రం నుంచి కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు చాన్స్

## వరుసగా రెండోసారి కేబినెట్ మంత్రిగా కిషన్‌రెడ్డి

## నాలుగుసార్లు రాష్ట్ర అధ్యక్షుడిగా, కేంద్ర మంత్రిగా కలిసివచ్చిన అనుభవం

## దూకుడుతో పార్టీని బలోపేతం చేసిన బండి సంజయ్‌కు సహాయ మంత్రి పదవి





హైదరాబాద్/సాక్షి, న్యూఢిల్లీ: పార్టీ పట్ల విశ్వాసం, విధేయతే గీటురాయిగా తెలంగాణ నుంచి ఇద్దరు బీజేపీ ఎంపీలకు కేంద్ర మంత్రులుగా చాన్స్ దక్కింది. జి.కిషన్‌రెడ్డి కేబినెట్ మంత్రిగా, బండి సంజయ్ సహాయ మంత్రిగా నియమితుల య్యారు. ఇందులో కిషన్‌రెడ్డి రాష్ట్ర రాజధానిలోని సికింద్రాబాద్ నుంచి గెలవగా.. సంజయ్ ఉత్తర తెలంగాణలోని కరీంనగర్ నుంచి విజయం సాధించారు. ఇద్దరూ కూడా తమ నియోజకవర్గాల్లో వరుసగా రెండోసారి ఎంపీగా గెలిచినవారే. మోదీ మూడో కేబినెట్‌లో రాష్ట్రం నుంచి ఇద్దరికి అవకాశం లభించడం పట్ల బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రంలో పట్టుసాధించడంతో..

2019లో బీజేపీ తెలంగాణలో 4 ఎంపీ సీట్లను గెలుచుకున్న విషయం తెలిసిందే. దీంతో రాష్ట్రం నుంచి కిషన్‌రెడ్డికి తొలుత కేంద్ర సహాయ మంత్రిగా పదవి వరించింది. తర్వాత కేంద్ర కేబినెట్ మంత్రిగా ప్రమోషన్ అందింది. తాజా లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు గెలిచారు. వీరిలో కిషన్‌రెడ్డి, సంజయ్, ధర్మపురి అర్వింద్, కొండా విశ్వేశ్వ ర్‌రెడ్డి, గోడెం నగేశ్ రెండోసారి ఎంపీలుగా గెలవగా.. డీకే అరుణ, ఈటల రాజేందర్, ఎం.రఘునందన్‌రావు తొలిసారి లోక్‌సభకు ఎన్నికయ్యారు. కేంద్ర కేబినెట్‌లో చోటు కోసం కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్. డీకే అరుణ మధ్య పోటీ నెలకొంది. మిగతా వారు కూడా పదవిపై ఆశలు పెట్టుకున్నారు. ఈ క్రమంలో బీజేపీ జాతీయ నాయకత్వం గట్టి కసరత్తే చేసింది. పార్టీకి ముందు నుంచీ విధేయులుగా ఉండటం, రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయడంలో కిషన్‌రెడ్డి, సంజయ్‌ల కృషి దోహదపడటాన్ని పరిగణనలోకి తీసుకుంది.

అనుభవం, సీనియారిటీతో..

కిషన్‌రెడ్డి నాలుగు సార్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా సేవలు అందించారు. గత కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. కరోనా టైంలో కేంద్రమంత్రిగా ఢిల్లీ కేంద్రంగా కంట్రోల్ రూంలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. అధిష్టానానికి నమ్మిన బంటుగా ఉ న్నారు. కేంద్రమంత్రిగా, రాష్ట్ర అధ్యక్షుడిగా ఉంటూ.. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో, లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి సీట్లు పెరగడానికి కృషి చేశారు. ఈ అంశాలన్నీ కలిసివచ్చి కిషన్‌రెడ్డిని మరోసారి కేంద్ర కేబినెట్ మంత్రి పదవి వరించింది.

దూకుడుగా పార్టీ బలోపేతంతో..

2019లో కరీంనగర్ ఎంపీగా సంచలన విజయం సాధించిన బండి సంజయ్.. పార్టీ రాష్ట్ర అధ్యక్షు డిగా నియామకమైన తర్వాత దూకుడుగా వ్యవహ రించారు. అప్పట్లో అధికార బీఆర్ఎస్‌ను, కాంగ్రెస్ పార్టీని ఇరకాటంలో పెట్టేలా పోరాటాలు చేశారు. పార్టీపై తనదైన ముద్ర వేశారు. పలుమార్లు మోదీ, అమిత్ షాలతో శభాష్ అనిపించుకున్నారు. రాష్ట్రంలో బీజేపీ ఇంత బలోపేతం కావడానికి బండి సంజయ్ కూడా కారణమని ఆ పార్టీ శ్రేణులు చెప్తుంటాయి. దీనికితోడు తొలి నుంచీ ఆర్ఎస్ఎస్‌లో కొనసాగడం, పార్టీ పట్ల విధేయత వంటివి కూడా బండి సంజయ్‌కు కలిసివచ్చాయి. కేంద్ర మంత్రిగా అవకాశం దక్కింది.

ఏపీ నుంచి ముగ్గురికి..

ఆంధ్రప్రదేశ్ నుంచి ముగ్గురు ఎంపీలకు కేంద్ర మంత్రి పదవులు దక్కాయి. ఎన్డీయే కూటమిలోని పొత్తు మేరకు ఇద్దరు టీడీపీ ఎంపీలకు అవకాశం వచ్చింది. ఇందులో మూడు సార్లు ఎంపీగా గెలిచిన రామ్మోహన్‌నాయుడు, తొలిసారి గెలిచిన పెమ్మ సాని ఉన్నారు. ఇక బీజేపీ ఎంపీ శ్రీనివాసవర్మకు కేంద్ర కేబినెట్‌లో చోటు దక్కింది. 1991 నుంచీ పార్టీలో పనిచేస్తున్న ఆయన సీనియారిటీ, విధేయతను దృష్టిలో పెట్టుకొని అవకాశం ఇచ్చారు. మొత్తంగా ఈసారి తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురికి కేంద్ర మంత్రి పదవులు లభించడం గమనార్హం.

ఉదయం ఫోన్‌లు.. మధ్యాహ్నం తేనీటి విందు..

ఆదివారం ఉదయం పది గంటల నుంచే మంత్రులుగా ఎంపికైన ఎంపీలకు ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి ఫోన్లు వెళ్లాయి. మధ్యాహ్నం నుంచే అందుబాటులో ఉండాలని ఆ ఎంపీలకు సమాచారం ఇచ్చారు. లోక్ కల్యాణ్ మార్గ్‌లోని ప్రధాని నివాసంలో భేటీకి రావాలని సూచించారు. దీంతో కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఇతర ఎంపీలు అక్కడికి చేరుకున్నారు. కేంద్ర మంత్రులుగా ఎంపికైన అందరినీ ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా అభినందించారు. మధ్యాహ్నం పన్నెండున్నర గంటల సమయంలో ప్రధాని తేనీటి విందు ఇచ్చారు. తర్వాత పలు అంశాలపై మార్గనిర్దేశం చేశారు. 'వికసిత్ భారత్' లక్ష్యంగా పనిచేయాలని, 100 రోజుల ఎజెండాను అమలు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని సూచించారు. తర్వాత అంతా రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వెళ్లారు.

హిందీలో ప్రమాణ స్వీకారం

కేంద్ర మంత్రులుగా కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఇద్దరూ హిందీలో ఈశ్వరుని సాక్షిగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరు ప్రమాణం చేస్తున్న సమయంలో కార్యక్రమానికి హాజ రైన కార్యకర్తలు 'జై శ్రీరామ్' అంటూ పెద్దపె ట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం నుంచి ఎంపీలు డీకే అరుణ, గోడెం నగేశ్, ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, రఘునందన్‌రావుతో పాటు బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు.

# ఎన్నికల ఫలితాల రోజు మార్కెట్ పతనంపై సుప్రీం కోర్టులో పిటిషన్




ఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో జూన్ 4వ తేదీన స్టాక్‌మార్కెట్లు భారీగా పతనమవ్వడంపై కేంద్రం, సెబీ నివేదిక సమర్పించాలని విశాల్ తివారీ అనే న్యాయవాది డిమాండ్ చేశారు. ఈమేరకు సుప్రీంకోర్టులో ఆయన పిటిషన్ దాఖలు చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మార్కెట్లు భారీగా పతనమైన సంగతి తెలిసిందే. అందుకు సంబంధించిన పూర్తి నివేదికన సమర్పించేలా కేంద్రం, సెబీకి ఆదేశాలు జారీచేయాలని తివారీ సుప్రీంకోర్టును కోరారు. దాంతోపాటు అదానీ-హిండెన్‌బర్గ్ వ్యవహారంలో జస్టిస్ ఏఎం సప్రే నేతృత్వంలోని నిపుణుల కమిటీ జనవరి 3న ఇచ్చిన సూచనలపై స్టేటస్ రిపోర్టును సమర్పించేలా ప్రభుత్వం, సెబీని ఆదేశించాలని కోరారు. నిపుణుల కమిటీ సూచనలను కేంద్రం, సెబీ నిర్మాణాత్మకంగా పరిగణించాలని సుప్రీంకోర్టు తెలిపింది. నియంత్రణ ఫ్రేమ్‌వర్క్‌ను బలోపేతం చేయడానికి, పెట్టుబడిదారులను రక్షించడానికి, సెక్యూరిటీ మార్కెట్ పనితీరును నిర్ధారించడానికి అవసరమైన తదుపరి చర్యలను తీసుకోవాలని సుప్రీంకోర్టు పేర్కొంది. తివారీ దాఖలు చేసిన పిటిషన్‌లో..'సార్వత్రిక ఎన్నికలు 2024 ఫలితాలకు సంబంధించి ఎగ్జిట్ పోల్స్ ప్రకటనల సమయంలో స్టాక్‌మార్కెట్లు భారీగా పెరిగాయి. కానీ వాస్తవ ఫలితాలు వెలువడిన రోజు మార్కెట్లో ఇన్వెస్టర్లు తీవ్రంగా నష్టపోయారు. కొన్ని నివేదికల ప్రకారం ఏకంగా ఒక్కరోజే రూ.20లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. ఈ వ్యవహారం నియంత్రణ యంత్రాంగంపై ప్రశ్నలు లేవనెత్తుతుంది. మార్కెట్ నియమాలపై స్పష్టమైన కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ఎలాంటి ప్రభావం చూపించలేదు' అని తెలిపారు. రూ.83 వార్షికవేతనం తీసుకున్న స్టీవ్‌జాబ్స్..! ఎగ్జిట్ పోల్ అంచనాల ప్రకారం సోమవారం (జూన్3న) బీఎస్ఈ బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 2,507 పాయింట్లు లేదా 3.4 శాతం పెరిగి 76,469 వద్ద గరిష్ట స్థాయిని చేరింది. తర్వాతరోజు వాస్తవ ఫలితాలు వెలువడిన మంగళవారం సెన్సెక్స్ 4,390 పాయింట్లు లేదా 6 శాతం దిగజారి 72,079 వద్ద స్థిరపడింది.

# తెలుగు కేంద్ర మంత్రులపై సీఎం రేవంత్‌రెడ్డి ఆసక్తికర ట్వీట్



హైదరాబాద్: కేంద్రంలో మూడోసారి ప్రధానిగా నరేంద్రమోదీ ప్రమాణస్వీకారం ఆదివారం అట్టహాసంగా జరిగింది. మోదీతోపాటు 72 మంది కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరిలో తెలుగు రాష్ట్రాల నుంచి కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసింది తెలిసిందే. తాజాగా వీరిని ఉద్దేశిస్తూ.. తెలంగాణ సీఎం రేవంత్? రెడ్డి సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ నుంచి ఎంపికైన కిషన్? రెడ్డి, బండి సంజయ్?, ఏపీ నుంచి రామ్మోహన్? నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్?, బూపతిరాజు శ్రీనివాస వర్మకు రేవంత్? అభినందనలు తెలిపారు. విభజన చట్టంలోని అంశాల అమలు, కేంద్రం నుంచి తెలుగు రాష్ట్రాలకు రావాల్సిన నిధులు, పథకాలు, ప్రాజెక్టుల సాధనకు వీరంతా కృషి చేయాల్సిందిగా కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ట్విటర్?లో ట్వీట్? చేశారు కాగా మోదీ కేబినెట్?లో అమిత్? షా, రాజ్‌నాథ్ సింగ్?, నిర్మల సీతారామన్?, నితిన్? గడ్కరీ, జైశంకర్ మరోసారి మంత్రులుగా కొనసాగుతున్నారు. ఇక తెలుగు రాష్ట్రాల నుంచి అయిదుగురు మంత్రి పదవులు దక్కాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి ముగ్గురు, తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్రమంత్రులుగాప్రమాణ స్వీకారం చేశారు. కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌లకు కేబినెట్ పదవులు దక్కగా.. బండి సంజయ్?, పెమ్మసాని చంద్రశేఖర్?, భూపతిరాజు శ్రీనివాస వర్మలకు సహాయ బెర్తులు దక్కాయి. మొత్తం 30 కేబినెట్, 5 స్వతంత్ర, 36 మంది సహాయ మంత్రులు మోదీ 3.0 కేబినెట్?లో కొలువుదీరారు. 11 బెర్తులతో ఎన్డీఏ భాగస్వాములకు సముచిత ప్రాధాన్యం లభించింది.

# ఇండో-టిబెట్ సరిహద్దులో చైనా పౌరుడు అరెస్ట్




ఢిల్లీ : హిమాచల్‌ప్రదేశ్‌లోని కిన్నౌర్ జిల్లాలో కలకలం చెలరేగింది. ఇక్కడి ఇండో-టిబెట్ సరిహద్దుకు సమీపంలో స్థానిక పోలీసులు ఒక చైనా పౌరుడిని అరెస్టు చేశారు. ఆ చైనా పౌరుడితో ఒక భారతీయ మహిళ కూడా ఉండటంతో ఆమెను కూడా కిన్నౌర్ పోలీసులు అరెస్టు చేశారు. మీడియాకు అందిన సమాచారం ఈ ఘటన కిన్నౌర్ జిల్లా సుమ్దో పోలీసు చెక్ పోస్ట్ దగ్గర చోటుచేసుకుంది. ఇన్నర్ లైన్ పర్మిట్ లేకుండా ఆ చైనా పౌరుడు పోలీసులకు తారసపడ్డాడు. అతనితో పాటు ఉన్న మహిళ అతని భార్య అని, ఆమె మహారాష్ట్రకు చెందినదని పోలీసులు తెలిపారు. ఆ యువకుడిని 35 ఏళ్ల గుయో యుడాంగ్‌గా గుర్తించారు. అతను మహారాష్ట్రకు చెందిన ఆ మహిళను పెళ్లి చేసుకున్నాడు. వారిద్దరి దగ్గరా వీసాతో సహా వారి వివాహ పత్రాలు ఉన్నాయి. ర్జాతీయ ఇన్నర్ లైన్ అనుమతి లేదు. ఇన్నర్ లైన్ పర్మిట్ ఉల్లంఘనపై పో అయితే కిన్నౌర్ సరిహద్దు ప్రాంతంలోకి ప్రవేశించడానికి వారికి అంతలీసులు వారిపై కేసు నమోదు చేశారు. కిన్నౌర్ పోలీస్ డీఎస్పీ నవీన్ జల్తా ఈ విషయాన్ని ధృవీకరించారు. అయితే ఈ ఘటనపై మరిన్ని వివరాలను వెల్లడించడానికి నిరాకరించారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశమని, అందుకే దీనిపై పెద్దగా ఏమీ చెప్పలేమని డీఎస్పీ తెలిపారు.

# విదేశాల్లో భారతీయ కార్లకు ఫుల్ డిమాండ్!..



ఢిల్లీ : భారతదేశంలో వాహన వినియోగం పెరగటమే కాకుండా.. ఎగుమతులు కూడా పెరిగాయి. గత నాలుగు ఆర్థిక సంవత్సరాల్లో ఎగు మతులు ఏకంగా 2,68,000 యూనిట్లకు చేరుకున్నట్లు సమా చారం. ఈ సమయం లోనే మారుతి సుజుకి దాదా పు 70 శాతం షిప్ మెంట్‌లను కలిగి ఉంది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో ప్రయాణికుల వాహనాల ఎగుమతులు 4,04,397 యూనిట్లుగా ఉన్నాయి. ఈ సంఖ్య 2021-22 ఆర్థిక సంవత్సరంలో 577,875 యూనిట్లు, 2022-23 ఆర్థిక సంవత్సరంలో 662,703 యూనిట్లగా నమోదైంది. గత ఆర్థిక సంవత్సరంలో, ఎగుమతులు 672,105 యూనిట్లుగా ఉన్నాయి. ఇది 2020-21 కంటే 2,67,708 యూనిట్లు ఎక్కువ. ఎగుమతుల్లో మారుతి సుజుకి రికార్డ్ క్రియేట్ చేసింది. మారుతీ సుజుకి ఇండియా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాహుల్ భారతి మాట్లాడుతూ.. కంపెనీ ఎప్పటికప్పుడు కొత్త ఉత్పత్తుల మీద పనిచేస్తుంది. అంతే కాకుండా టయోటాతో ఏర్పరచుకున్న భాగస్వామ్యం ప్రపంచ ఎగుమతుల్లో కీలక పాత్ర పోషించడంలో సహాయపడింది. కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా 100 కంటే ఎక్కువ దేశాలకు తమ కార్లను ఎగుమతి చేస్తోందని.. ప్రస్తుతం కంపెనీకి దక్షిణాఫ్రికా, సౌదీ అరేబియా, చిలీ, మెక్సికో, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా దేశాలు ప్రధాన మార్కెట్. భారత్ నుంచి బాలెనొ, డిజైర్, ఎస్-ప్రెస్సో, గ్రాండ్ విటారా, జిమ్నీ, సెలెరియో, ఎర్టిగా వంటి కార్లను మారుతి సుజుకి ఎగుమతి చేస్తోంది.

# జనసేనకు నాలుగు మంత్రి పదవులు!

## చంద్రబాబు నుంచి సంకేతాలు..

## కేంద్రంలో రాష్ట్రానికిచ్చే పదవులు, రాష్ట్రంలో బీజేపీకి కేటాయించే పదవుల ఆధారంగా జనసేనకు ఐదో పదవి

## నాదెండ్ల మంత్రివర్గంలో ఉంటారని పార్టీలో చర్చ




అమరావతి: రాష్ట్రంలో జనసేన పార్టీకి నాలుగుకు తక్కువకాకుండా మంత్రి పదవుల కేటాయింపు ఉంటుందని ఆ పార్టీకి చంద్రబాబు నుంచి స్పష్టమైన సంకేతాలు వచ్చాయి. కేంద్ర కేబినెట్‌లో రాష్ట్రానికి దక్కే పదవులతో పాటు రాష్ట్ర మంత్రివర్గంలో బీజేపీకి కేటాయించే పదవులను బట్టి జనసేనకు ఐదో మంత్రి పదవి ఆధారపడి ఉన్నట్లు తెలుస్తోంది. నిజానికి.. కేంద్రమంత్రి పదవులతో పాటు రాష్ట్ర మంత్రివర్గంలోనూ ఏ పార్టీకి ఎన్ని పదవులన్న దానిపై శనివారమే కొంత స్పష్టత వస్తుందని భావించినప్పటికీ.. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఇద్దరూ రాజకీయేతర కార్యక్రమాలతో బిజీగా ఉండడంతో ఇరువురి మధ్య ఈ అంశం చర్చకు రాలేదని జనసేన వర్గాలు తెలిపాయి. మరోవైపు.. రాష్ట్ర కేబినెట్‌లో జనసేన నుంచి అధినేత పవన్‌కళ్యాణ్‌తో పాటు పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తప్పక ఉంటారని పార్టీలో జోరుగా చర్చ జరుగుతోంది. అలాగే, జనసేనలో మిగిలిన పదవులు ఎవరికన్నది టీడీపీలో మంత్రి పదవుల కేటాయింపుపై ఆధారపడి ఉంది. అయితే, పవన్ ఇప్పటివరకు ఎవరికీ మంత్రి పదవులపై హామీ ఇవ్వలేదని.. చంద్రబాబుతో భేటీ అనంతరమే ఆయన ఆ వివరాలు వెల్లడిస్తారని పార్టీలో చర్చ జరుగుతోంది.

వీరే ఆశావహులు..

ఈ ఎన్నికల్లో జనసేన పోటీచేసిన మొత్తం 21 స్థానాల్లో 15 ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలతో పాటు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలోనే పోటీచేసింది. దీంతో.. పవన్, నాదెండ్లకు కాకుండా జనసేనకు ఇంకెన్ని మంత్రి పదవులు దక్కినా అవి ఆ మూడు జిల్లాలోని వారికే ఇచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ జనసేనకు ఐదో మంత్రి పదవి దక్కిన పక్షంలో విజయనగరం జిల్లా నెలిమర్ల నుంచి గెలిచిన లోకం నాగమాధవి లేదా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులలో ఒకరికి అవకాశం కల్పించే అవకాశం ఉంది. ఇక జనసేనలో కొణతాల రామకృష్ణ, సుందరపు విజయకుమార్, దేవవరప్రసాద్, కందుల దుర్గేష్, బొమ్మిడి నారాయణ నాయకర్ మంత్రి పదవుల రేసులో ఉన్నారు.

# ఏపీలో దాడులపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సీరియస్.. తెలంగాణలో బీజేపీ నెక్ట్స్ టార్గెట్‌పైనా రియాక్షన్



న్యూఢిల్లీ, : ఇక నుంచి దేశంలో వికసిత్ భారత్ ఎజెండాగా పనిచేస్తామని మరోసారి కేంద్ర మంత్రిగా ఎన్నికైక బీజేపీ సీనియర్, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అంటున్నారు. తెలంగాణతో పాటు ఏపీలో తాజా రాజకీయ పరిణామాలపైనా సోమవారం ఢిల్లీలో సాక్షితో ఆయన ఎక్స్ క్లూజివ్‌గా మాట్లాడారు. "ఎన్నికలైపోయాయి, ఇక ప్రతిపక్షాలన్నీ అభివృద్ధికి సహకరించాలి. వికసిత్ భారత్ ఎజెండా పనిచేస్తాం. పేద ప్రజలకు కోట్లాది ఇల్లు నిర్మిస్తాం. తెలంగాణకు 10 లక్షల కోట్ల రూపాయల నిధులు తెచ్చాం. తెలంగాణకు నేను నిధులు తీసుకురాలేదనే వారు మూరు?లు. అలాంటి మూరు?ల మాటలకు జవాబు చెప్పాల్సిన అవసరం నాకు లేదు. రీజినల్ రింగ్ రోడ్డుకు రాష్ట్రం తరఫున నిధులను జమ చేయడం లేదు. కేంద్రం ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం భూమి ఇవ్వడం లేదు" అని విమర్శించారాయన. .. రాబోయే రోజుల్లో తెలంగాణలో 88 సీట్లు టార్గెట్‌గా పని చేస్తామని, తెలంగాణలో కచ్చితంగా అధికారాన్ని సాధిస్తామని అంటున్నారాయన. వచ్చేసారి తెలంగాణలో అసెంబ్లీ , లోక్‌సభ ఎన్నికల ఒకేసారి జరుగుతాయి. నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుంది. తెలంగాణలో అసెంబ్లీ సీట్లు పెరగబోతున్నాయి అని కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ చేస్తున్న బీఆర్ఎస్ ఓటు బదిలీ ఆరోపణలపై స్పందిస్తూ.. తెలంగాణ ఒక పార్టీ గుత్తాధిపత్యం నడవదు. కాంగ్రెస్ పార్టీ అవగాహన లేకుండా .. తెలివి తక్కువగా మాట్లాడుతోంది. మాకు బీఆర్ఎస్‌తో పాటు కాంగ్రెస్ ఓట్లు కూడా బదిలీ అయ్యాయి" అని అన్నారు. ఇక ఏపీలో కొనసాగుతున్న రాజకీయ ఉద్రిక్తతలపైనా ఆయన స్పందించారు. ఏపీలో ఎన్నికల తర్వాత దాడులు మంచిది కాదు. అలాంటి దాడులను క్షమించే ప్రసక్తి లేదు. ఆ తరహా దాడులపై జీరో టాలరెన్స్ తో వ్యవహరిస్తాం" అని కేనంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హెచ్చరించారు.

## తెలంగాణకు నూతన డీజీపీ - రేవంత్ మార్క్ ఎంపిక..!!



హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ ఇక పాలనాపరంగా తన మార్కు చూపించేందుకు సిద్ధమవుతున్నారు. భారీగా ఐఏఎస్, ఐపీఎస్ ల స్థానచలనం తప్పేలా లేదు. తెలంగాణ ప్రభుత్వంలో కీలక స్థానంలో ఉన్న పలువురు ముఖ్య అధికారులను మార్చాలని రేవంత్ భావిస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగా కొత్త బిజెపి నియామకం ఖాయమని తెలుస్తుంది. కొత్త డీజీపీగా రేవంత్ ఇప్పటికే పేరు ఖరారు చేసినట్లు సమాచారం. మరి కొందరు అధికారుల మార్పు ఖాయమైంది.

బదిలీలపై కసరత్తు : రాష్ట్రంలో భారీగా ఐఏఎస్, ఐపీఎస్ బదిలీలు జరగనున్నాయి. సామాజిక న్యాయంతో పాటుగా సిన్సియారిటీకి ప్రాధాన్యత ఇస్తూ సీనియర్ ఐపీఎస్ ల బదిలీల జాబితా సిద్ధమవుతోంది. రాష్ట్రానికి మరో రెండు డీజీ ర్యాంకులు ఇవ్వనున్నట్లు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో రవి గుప్తా, అంజనీ కుమార్, సివి ఆనంద్, జితేందర్లు డీజి హోదాలో ఉన్నారు. 1991 బ్యాచ్ ఐపీఎస్ అధికారి రాజీవ్ రతన్ ఇటీవలే మరణించారు. సందీప్ శాండిల్య పదవి విరమణ పొందారు. జితేందర్ కు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ బాధ్యతలను అప్పగించారు. అంజనీ కుమార్ ను రోడ్డు సేఫ్టీ బిజీగా పరిమితం చేశారు.

డీజీపీగా శివధర్ రెడ్డికి ఛాన్స్ : తాజాగా డీజీ హోదాలో చోటుచేసుకున్న మార్పులతో 1994 బ్యాచ్ ఐపీఎస్ లో ఇద్దరిలో ఒకరికి డీజీ ర్యాంక్ దక్కే అవకాశం కనిపిస్తోంది. 1994 బ్యాచ్ కు చెందిన అదనపు డీజీలు శివధర్ రెడ్డి, శిఖ గోయల్, కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, వినాయక ప్రభాకర్ ఆప్టేలలో ఇద్దరికీ డీజే రాంక్ దక్కనుంది. వీరిలో ఆప్టే కేంద్ర సర్వీస్ లో ఉన్నారు. దీంతో హైదరాబాద్ సీపీ శ్రీనివాస్ రెడ్డి, శివధర్ రెడ్డిలకు డీజే ర్యాంక్ దక్కే ఛాన్స్ కనిపిస్తోంది. ఈ సమీకరణలతో ప్రస్తుతం ఐబీ చీఫ్ గా ఉన్న శివధర్ రెడ్డికి రాష్ట్ర డిజిపిగా, ఎస్ బీ చీఫ్ గా కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఎంపిక లాంఛన ప్రాయమేనని పోలీస్ ఉన్నత స్థాయి వర్గాల్లో చర్చ జరుగుతుంది.

సమూల ప్రక్షాళన : రాష్ట్ర పోలీస్ శాఖలో కీలక పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ముఖ్యంగా హైదరాపి లు, ట్రాఫిక్ కమిషనర్ వంటి ఖాళీలను సమర్థులైన అధికారులకు అప్పగించేలా సన్నాహాలు జరుబాద్ ఏసిగుతున్నాయి. పోలీస్ కమిషనరేట్లు, జిల్లాలోనూ భారీ ఎత్తున పోలీస్ అధికారుల బదిలీల దిశగా కసరత్తు జరుగుతుంది. దీంతో పాటుగా రాష్ట్రంలో 9 పోలీస్ కమిషనరేట్ లలో మార్పులు చేర్పులు ఖాయమని చెప్తున్నారు. ఈ సమయంలో తెలంగాణకు కొత్త డిజిపి గా ఎవరు నియమితులు కాబోతున్నారనేది చర్చ అధికార వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

## డ్యూటీ మొదలుపెట్టిన ప్రధాని మోడీ -తొలి సంతకంతో రైతులకు గుడ్ న్యూస్..!,



ఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయంతో నిన్న ప్రధాన మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నరేంద్ర మోడీ ఇవాళ బాధ్యతలు చేపట్టారు. ఉదయం తన కార్యాలయంలో మూడోసారి ప్రధానిగా ఆయన బాధ్యతలు తీసుకున్నారు. ఈ మేరకు అధికార లాంఛనాలు పూర్తి చేసిన తర్వాత రైతులకు సంబంధించిన కీలక పథకం నిధుల్ని విడుదల చేస్తూ తొలి సంతకం కూడా చేసారు. అనంతరం కేబినెట్ భేటీ, పార్లమెంట్ సమావేశాలపై దృష్టిసారించారు. ప్రధాని మోడీ ఇవాళ బాధ్యతలు తీసుకున్న తర్వాత పీఎం కిసాన్ పథకం 17వ విడత నిధుల విడుదల ఫైలుపై సంతకం చేశారు. 9.3 కోట్ల మంది రైతులకు 20 వేల కోట్ల మేర దీంతో ప్రయోజనం చేకూరబోతోంది. అనంతరం ప్రధాని మోడీ కొత్త మంత్రులతో భేటీ అయ్యారు. ఇవాళ మధ్యాహ్నం తొలి కేబినెట్ భేటీ నిర్వహణకు ప్రధాని సిద్దమవుతున్నారు. ఇందులో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. అనంతరం పార్లమెంట్ సమావేశాల నిర్వహణకు వీలుగా రాష్ట్రపతికి వినతి చేస్తారు. కొత్తగా ఎన్నికైన ఎంపీల ప్రమాణస్వీకారంతో పాటు ఇతర కార్యక్రమాల కోసం తొలి పార్లమెంట్ సమావేశాలను త్వరలోనే నిర్వహిస్తారు. ఇందులో స్పీకర్, డిప్యూటీ స్పీకర్ల ఎంపికతో పాటు ఇతర కార్యక్రమాలు చేపడతారు. ఈ దిశగా ప్రధాని మోడీ కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నారు. కొత్త ప్రభుత్వంలో కీలక పదవులపై మిత్రపక్షాలతో చర్చించి నిర్ణయాలు తీసుకునేందుకు కూడా మోడీ సిద్ధమవుతున్నారు.

## ఏపీ విద్యార్థులకు శుభవార్త.. వేసవి సెలవులు పొడిగింపు.!




అమరావతి: ఏపీ విద్యార్థులకు గుడ్ న్యూస్ అందించింది రాష్ట్ర విద్యాశాఖ. వేసవి సెలవులను మరో రోజు పొడిగిస్తున్నట్టు కీలక నిర్ణయం తీసుకుంది. ముందుగా అనుకున్న ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్కూల్స్ అన్ని కూడా జూన్ 12వ తేదీ.. బుధవారం తిరిగి రీ-ఓపెన్ కానున్నాయి. అయితే ఇప్పుడు ఒక రోజు పొడిగింపుతో గురువారం నుంచి ఏపీలో పాఠశాలలు పున:ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసింది. జూన్ 12న ఏపీకి నూతన ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి తాము హాజరయ్యేలా అనుమతి ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాలు కోరడంతో.. విద్యాశాఖ ఈ ప్రతిపాదనను పరిశీలించి.. పాఠశాలల పునః ప్రారంభాన్ని ఒకరోజు వాయిదా వేసింది. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలను జూన్ 13న అనగా గురువారం నుంచి ప్రారంభించాల్సిందిగా విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రారంభించాల్సిందిగా విద్యాశాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు కేసరపల్లి ఐటీ పార్క్ వద్ద జూన్ 12, ఉదయం 11 గంటల 27 నిమిషాలకు చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీతో సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, బీజేపీ పార్టీ నుంచి కీలక నేతలు హాజరు కానున్నారు. ఇప్పటికే అధికారులు ఈ కార్యక్రమానికి సంబంధించి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా, ఇటీవల జరిగిన ఏపీ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అద్భుత విజయాన్ని కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. అసెంబ్లీ స్థానాల విషయానికొస్తే.. టీడీపీ 135, బీజేపీ 8, జనసేన 21 గెలుచుకున్నాయి. ఇక ఎంపీ స్థానాల్లో టీడీపీ 16, బీజేపీ 3, జనసేన 2 గెలిచాయి. అటు వైసీపీ 11 అసెంబ్లీ స్థానాలు, 4 లోక్‌సభ స్థానాల్లో గెలుపొందింది.

## జగన్ రాజీనామా.. భారతికి పగ్గాలు?



అమరావతి: : మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిస్థితి ఇప్పుడు అగమ్య గోచరంగా ఉంది. సిద్ధం సిద్ధం మళ్లీ గెలుస్తాం.. సీఎంగా తన ప్రమాణ స్వీకారం వైజాగ్‌లోనే అని తెగ శపథాలు చేసిన జగన్.. ఇప్పుడు 11 మంది ఎమ్మెల్యేలతో ప్రతిపక్ష హోదాను కూడా కోల్పోయారు. సరే.. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమే. ఈ ఐదేళ్లు ప్రజల తమ నుంచి ఏం కోరుకుంటున్నారో తెలుసుకుని మళ్లీ అధికారంలోకి వద్దాం అని పార్టీ నేతలతో చెప్పారు జగన్. ఇక్కడ మరో విషయం ఏంటంటే.. తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగానే ముందుగా ఫోకస్ చేసేది జగన్‌కు సంబంధించిన కేసులపైనే. ఆల్రెడీ ఈ నెలలోనే జగన్ సీబీఐ కేసులకు సంబంధించి మళ్లీ విచారణ మొదలుకానుంది. అక్రమ ఆస్తుల కేసులో బెయిల్ రద్దు కూడా అయ్యే అవకాశం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఒకవేళ జగన్ జైలుకి వెళ్తే పార్టీ పరిస్థితి ఏంటి అనే చర్చ పార్టీ నేతల్లో ఆల్రెడీ మొదలైపోయింది.

జగన్ రాజీనామా చేస్తారా?

గతంలో జగన్ జైలు పాలైనప్పుడు పార్టీని తన కంట్రోల్‌లో పెట్టుకుని నేతల్లో ధైర్యాన్ని నింపుతూ ముందుకు నడిపించింది ఆయన సోదరి వైఎస్ షర్మిళ. మరి ఇప్పుడు జగన్ జైలుకి వెళ్తే పార్టీని మునుపటిలా నడిపేందుకు షర్మిళ కూడా లేదు. తల్లి విజయమ్మ కూడా తన మద్దతు షర్మిళకే అని చెప్పకనే చెప్పారు. మరి పార్టీ పగ్గాలు ఎవరికి వెళ్తాయి అంటే.. కచ్చితంగా జగన్ భార్య భారతి రెడ్డికే ఇవ్వాల్సి వస్తుంది. జగన్ తన ఇంట్లో వారికి కాకుండా పార్టీలోని ఏ సీనియర్ నేతకు పగ్గాలు ఇవ్వాలని చూసినా ఇతర నేతలు ఒప్పుకునే పరిస్థితి లేదు. పోనీ భారతి రెడ్డికి పార్టీ పగ్గాలు ఇవ్వాలంటే ఆమె మాట పార్టీలో వినేవారు తక్కువ మందే ఉన్నారు. ఎమ్మెల్యేగానో ఎంపీగానో గెలిచి భారతి రెడ్డి పార్టీ పగ్గాలు చేపడితే బహుశా ఆమె మాట వినే ఆస్కారం ఉంది. కానీ ఇప్పుడు భారతి ఏ పదవిలో గెలవలన్నా ఉప ఎన్నిక జరగాలి. ఇప్పుడు ఉప ఎన్నిక జరిగే పరిస్థితి లేదు. కాబట్టి జగన్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పులివెందులలో ఉప ఎన్నిక జరిగేలా చేసి తన స్థానంలో భారతిని నిలబెట్టి గెలిపించే అవకాశాలు ఉన్నట్లు చర్చలు జరుగుతున్నాయి.

# నెత్తురోడుతున్న గాజా

### నలుగురు బందీల విడుదల కోసం జరిగిన ఆపరేషన్‌లో 274 మంది మృతి700 మందికి పైగా గాయాలు



దేర్-అల్-బలాహ్: సెంట్రల్ గాజాలో శనివారం నలుగురు బందీల విడుదల కోసం ఇజ్రాయెల్ చేపట్టిన ఆపరేషన్‌లో ఏకంగా 274 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. దాదాపు 700 మంది గాయాల పాలయ్యారు. మృతుల్లో చిన్నారులు, మహిళలు ఉన్నారు. ఈ విషయాన్ని గాజా పాలస్తీనా ఆరోగ్య విభాగం తెలిపింది. తొలుత ఈ ఆపరేషన్‌లో 100 మంది చనిపోయారని ఇజ్రాయెల్ పేర్కొంది. అయితే ఈ సంఖ్య 274కు చేరింది. బాధితుల హాహాకారాలతో అల్-అఖ్సా ఆసుపత్రి నిండిపోయినట్లు ఓ స్వచ్ఛంద సంస్థ తెలిపింది. ఆదివారం సెంట్రల్ గాజాలోని నుసీరాత్ శరణార్థి శిబిరంలోని రెండు వేర్వేరు ప్రదేశాలపై దాడి చేసి హమాస్ చెరలోని నలుగురు బందీలను ఇజ్రాయల్ ప్రత్యేక దళాలు రక్షించిన సంగతి తెలిసిందే. అయితే ఈ క్రమంలో భారీగా ప్రాణనష్టం సంభవించడంపై అంతర్జాతీయంగా ఇజ్రాయెల్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బందీలను రక్షించే సమయంలో బలగాలపై భారీఎత్తున దాడులు జరిగాయని ఇజ్రాయెల్ సైన్యం అధికార ప్రతినిధి డేనియల్ హగారీ తెలిపారు ఆపరేషన్‌లో ఓ అధికారి మృతి చెందినట్లు చెప్పారు. "నుసీరాత్‌లోని రెండు వేర్వేరు అపార్ట్‌మెంట్‌లలో బందీలను ఉంచారు. వాటి మధ్య దాదాపు 200 మీటర్ల దూరం ఉంది. రెండు భవంతుల్లోకి మా బలగాలు ఒకే సమయంలో ప్రవేశించాయి. అయితే.. వారిపై పెద్దఎత్తున దాడులు జరిగాయి. పరిసరాల నుంచి రాకెట్ గ్రనేడ్‌లు ప్రయోగించారు. దీంతో బలగాలను, బందీలను రక్షించేందుకు ప్రతిచర్యలు తీసుకున్నాం" అని వివరించారు. గత ఏడాది అక్టోబరులో హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై మెరుపుదాడి చేశారు. ఈ క్రమంలోనే దాదాపు 250 మందిని కిడ్నాప్ చేసి గాజాకు తరలించారు. నవంబరులో ఇరుపక్షాల నడుమ కాల్పుల విరమణ సమయంలో కొంతమందిని విడిచిపెట్టారు. ఇంకా 120 మంది హమాస్ చెరలో ఉన్నారని ఇజ్రాయెల్ చెబుతోంది. వారిని గాజాలోని జనసమ్మర్థ ప్రదేశాలు, సొరంగాల్లో ఉంచినట్లు సమాచారం. దీంతో.. వారిని కాపాడటం టెల్‌అవీవ్‌కు సవాల్‌గా మారుతోంది. ఫిబ్రవరిలోనూ ఇదే తరహా ఓ ఆపరేషన్ నిర్వహించి, ఇద్దరు బందీలను కాపాడగా.. ఈ క్రమంలో 74 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు.

శ్వేత సౌధాన్ని చుట్టుముట్టిన పాలస్తీనా మద్దతుదారులు

అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధ పరిసరాలు నిరసనలతో దద్దరిల్లాయి. గాజా-ఇజ్రాయెల్ యుద్ధం ముగించాలని, టెల్‌అవీవ్‌కు అగ్రరాజ్యం మద్దతు ఆపేయాలంటూ ఆందోళన జరిగింది. దాదాపు 35,000 మంది నిరసనకారులు ఇందులో పాల్గొన్నారు. పాలస్తీనాకు విముక్తి కలిగించాలని, ఇజ్రాయెల్‌కు అమెరికా సైనిక సాయం ఆపేయాలని నినాదాలు చేశారు.

బ్రిటన్ యుద్ధనౌకపై హూతీల దాడి"డు కిష

ఎర్రసముద్రంలో బ్రిటన్ విధ్వంసక యుద్ధనౌక హెచ్‌ఎమ్ఎస్ డైమండ్‌పై బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించినట్లు ఆదివారం యెమెన్‌లోని హూతీ తిరుగుబాటుదారులు పేర్కొన్నారు. తమ క్షిపణి.. లక్ష్యాన్ని కచ్చితంగా తాకినట్లు తెలిపింది. మరో రెండు వాణిజ్యనౌకలపైనా దాడి చేసినట్లు తెలిపారు.

## పవన్, లోకేశ్ శాఖలు ఖరారు - టార్గెట్ ఫిక్స్..!!



అమరావతి : భారీ అంచనాల మధ్య ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువు తీరుతోంది. చంద్రబాబు మంత్రివర్గంలో జనసేన, బీజేపీ భాగస్వాములు కానున్నాయి. కొద్ది రోజులుగా పవన్ ప్రభుత్వంలో చేరుతారా లేదా అనే ఒక సందిగ్ధత కొనసాగింది. దీని పైన పవన్ క్లారిటీ ఇచ్చారు. అటు లోకేశ్ సైతం మంత్రివర్గంలో చేరనున్నారు. కొత్త ప్రభుత్వంలో ఇద్దరి పాత్ర పైన స్పష్టత వచ్చింది. ఎన్నికల హామీల అమలు..మూడు పార్టీల సమన్వయం ఈ ఇద్దరికి కీలకంగా మారనుంది. ఇద్దరి శాఖలు ఖరారయ్యాయి.

చంద్రబాబు కసరత్తు

ఏపీలో ఈ సారి పాలన - మిత్రపక్షాలతో సమన్వయం చంద్రబాబు సమర్ధతకు పరీక్షగా మారుతోంది. జనసేన, బీజేపీ నుంచి మంత్రుల సంఖ్య..శాఖల పైన ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారు. పవన్, బీజేపీ ముఖ్య నేతలతో చర్చించారు, 12న ముఖ్యమంత్రిగా చంద్రబాబు, పవన్ డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. టీడీపీ నుంచి 135 గెలవటం..అందునా గెలిచిన వారిలో సీనియర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం తో మంత్రుల ఎంపిక పైన చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. సామాజిక -ప్రాంతీయ సమీకరణాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు.

మూడు పార్టీలకు పదవులు

ఇక..జనసేనాని పవన్ కల్యాణ్ ప్రభుత్వంలో చేరాలని నిర్ణయించారు. ప్రస్తుతం చేతిలో సినిమాలు ఉండటంతో మంత్రివర్గంలో చేరాలా వద్దా అనే అంశం పైన పవన్ కొద్ది రోజులుగా డైలమాలో ఉన్నారు. అయితే, ప్రజలకు ఇచ్చిన హామీల అమల్లో భాగంగా ప్రభుత్వంలో చేరాలని నిర్ణయించారు. తాజాగా, ఒక జాతీయ మీడియాతో పవన్ ఈ విషయాన్ని స్పష్టం చేసారు. ఇదే అంశం పైన చంద్రబాబు - పవన్ మధ్య చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. జనసేనకు నాలుగు మంత్రి పదవులు దక్కనున్నట్లు సమాచారం. జనసేన నుంచి ఎవరికి మంత్రి పదవులు ఇవ్వాలి.. ఏ శాఖలు ఇవ్వాలనే దాని పైన ఇద్దరూ ఒక నిర్ణయానికి వచ్చారు.

పవన్ -లోకేశ్ శాఖలు

దీంతో..పవన్ కల్యాణ్ మంత్రివర్గంలో చేరటం ఖాయమైంది. డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కు హోం - గ్రామీణాభివృద్ధి శాఖలు ఖరారు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. కేంద్రంలో జనసేనకు మంత్రి పదవి దక్కకపోవటంతో ఏపీలో జనసేనకు 4-5 శాఖలు కేటాయించాలని పవన్ కోరినట్లు తెలుస్తోంది. ఇక..నారా లోకేశ్ కు ఐటీ, పరిశ్రమలు, పట్టణాభివృద్ధి శాఖలు ఇవ్వనున్నట్లు సమాచారం. అయితే, ఈ సారి రాజధాని - యువతకు ఉపాధి కల్పన కీలకం కావటంతో ఈ శాఖలు కేటాయిస్తున్నట్లు కనిపిస్తోంది. అమరావతి నిర్మాణం సైతం పట్టణాభివృద్ధి పరిధిలోకి రానుంది. రాజధాని కోసం ప్రత్యేక సమయం కేటాయించాల్సి ఉండటంతో..లోకేష్ వద్దే ఉంచుతారా లేక, గతంలో పర్యవేక్షించిన నారాయణకు తిరిగి అప్పగిస్తారా అనేది స్పష్టత రావాల్సి ఉంది.

# జగన్ అడుగులపై కాంగ్రెస్ అలర్ట్ - బిగ్ గేమ్, షర్మిల "ఫిక్స్"..!!



అమరావతి: ఏపీలో రాజకీయ లెక్కలు మారుతున్నాయి. కొత్త ప్రభుత్వం కొలువు తీరుతోంది. టీడీపీ కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా కీలక పాత్ర పోషిస్తోంది. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వంలో బీజేపీ చేరుతోంది. దీంతో.. అటు ఢిల్లీ నుంచి అమరావతి వరకు చోటు చేసుకుంటున్న సమీకరణాల పైన కాంగ్రెస్ ఫోకస్ చేసింది. జగన్ ఓటమి తరువాత తీసుకుంటున్న నిర్ణయాలపైన ఆరా తీస్తోంది. ఇదే సమయంలో షర్మిల విషయం లో హైకమాండ్ అలర్ట్ అయింది. కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది.

మారుతున్న లెక్కలు

జాతీయ స్థాయిలో సంకీర్ణ కూటమి ఎన్డీఏ కొలువు తీరింది. రాష్ట్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు కానుంది. వైసీపీ కేవలం 11 స్థానాలకే పరిమితం అయింది. వైసీపీ ఓటమిలో పీసీసీ చీఫ్ షర్మిల కీలక పాత్ర పోషించారు. తాను కడప ఎంపీగా ఓడిపోయారు. కొత్త ప్రభుత్వానికి అభినందనలు తెలిపిన షర్మిల ఏపికి రావాల్సిన పెండింగ్ హామీల అమలు పైన ఫోకస్ చేయాలని సూచించారు. ఇటు జగన్ పార్టీ నేతలతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రతిపక్షంలో ఉండటం కొత్త కాదని..ప్రజల పక్షాన నిలబడదామని సూచిస్తున్నారు. అటు ఢిల్లీలోనూ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది.

జగన్ నెక్స్ట్ స్టెప్ ఏంటి

ఎన్డీఏ కూటమిలో టీడీపీ, జేడీ(యూ) కీలకంగా మారాయి. నెంబర్ గేమ్ ఏ రోజు ఎలా ఉంటుందో అనే ఉత్కంఠ కొనసాగుతోంది. అటు ఇండియా కూటమి సమయం కోసం వేచి చూస్తోంది. ఎన్డీఏ, ఇండియా కూటమి కి మద్దతు ఇవ్వకుండా తటస్థంగా నిలిచిన పార్టీల పైన రెండు కూటములు ఫోకస్ చేసాయి. సంఖ్య ఏ స్థాయిలో ఉన్నా ప్రతీ పార్టీ కీలకంగా మారుతోంది. జగన్ ప్రత్యర్ధి చంద్రబాబు ఇప్పుడు ఎన్డీఏలో ఉండటంతో జగన్ అటు వైపు వెళ్లే అవకాశం లేదని కాంగ్రెస్ అంచనా వేస్తోంది. అదే సమయంలో జగన్ ఇటు కాంగ్రెస్ ఉన్న కూటమి వైపు వెళ్లే అవకాశం ఉండదని అంచనా వేస్తున్నారు. జగన్ తటస్థ వైఖరిలోనే ఉంటారనే అంచనాలు వ్యక్తం అవుతున్నాయి.

భవిష్యత్ ప్రణాళికలు

ఇక, ఏపీలో జగన్ భవిష్యత్ ప్రణాళికలకు అనుగుణంగా దీటైన వ్యూహంతో వెళ్తే...రాష్ట్రంలో బలపడటానికి ఇదే సరైన సమయంగా కాంగ్రెస్ భావిస్తోంది. ఇందులో భాగంగా షర్మిలకు పార్టీలో మరింత ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తున్నట్లు సమాచారం. త్వరలో షర్మిలకు గతంలో ఇచ్చిన హామీ మేరకు రాజ్యసభ సభ్యురాలిగా చేయాలని నిర్ణయించారు. జగన్ పార్టీ నుంచి బీజేపీ, టీడీపీలోకి వెళ్లేందుకు ఇష్టపడని వారికి కాంగ్రెస్ ప్రత్యామ్నాయ పార్టీగా నిలిచేలా కార్యాచరణ ఉండాలని సూచిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో..రానున్న రోజుల్లో ఏపీలో కాంగ్రెస్ తీసుకొనే నిర్ణయాలు మరింత ఆసక్తి కరంగా మారే అవకాశం కనిపిస్తోంది.